మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | ఆదివారం | 22-08-2025 | సంపుటి : 14 | సంచిక :79 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Sunday | 22-08-2025 | Volume :14 | Issue:79 | Pages:8 | Cost : 3 |



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలుకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066


బిల్లు నుంచి తనను మినహాయించేందుకు

## ఒప్పుకోని మోదీ



న్యూఢిల్లీ: తీవ్రమైన నేరాలతో జైలుకు వెళ్లిన ప్రధాని, సీఎం, మంత్రులను తొలగించేందుకు ఉద్దేశించిన బిల్లుపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు (%ఖఱఅ్‌ఱఅ =ఱయఱయబ%) ఆసక్తికరమైన విషయాన్ని శనివారంనాడు వెల్లడించారు. బిల్లు నుంచి తనను (ప్రధానిని) మినహాయించేందుకు మోదీ నిరాకరించారని చెప్పారు. బిల్లు పరిధిలోకి ప్రధానిని దూరంగా ఉంచేందుకు క్యాబినెట్ చేసిన సిఫారసును మోదీ నిరాకరించారని, ఆ సిఫారసుతో తాను ఏకీభవించనని మంత్రివర్గంతో స్పష్టం చేశారని తెలిపారు. ప్రధానికి ఎలాంటి మినహాయింపు ఉండాల్సి పని లేదని, పీఎం కూడా ఒక పౌరుడేనని, ఆయనకు ప్రత్యేక రక్షణ అవసరం లేదని మోదీ చెప్పారని రిజిజు వెల్లడించారు.ఎక్కువ మంది మా సీఎంలే


దేశంలోఎక్కువ మంది సీఎంలు బీజేపీకి చెందిన వారే ఉన్నారని, వాళ్లలో ఎవరూ తప్పుచేసినా తమ పదవులను విడిచిపెట్టాల్సి ఉంటుందని రిజిజు అన్నారు. ప్రధాని ఎవరైనా అవినీతికి పాల్పడితే జైలుకు వెళ్లాల్లి ఉంటుందని, పదవిని కూడా వీడాల్సి ఉంటుందని అన్నారు. ఇంత పారదర్శకంగా బిల్లు ఉన్నప్పుడు విపక్షాలకు అభ్యంతరం ఏమిటని ప్రశ్నించారు. కేంద్రం ప్రవేశపెట్టిన బిల్లులోని నైతికతకు కట్టుబడి ఉండాలని విపక్షాలు భావిస్తే బిల్లును స్వాగతించాలని కోరారు.ఓటు బ్యాంకు రాజకీయాలు ప్రజాస్వామ్యంపై కాంగ్రెస్ దాడి చేస్తోందని, జాతివ్యతిరేక ప్రవర్తనకు పాల్పడుతోందని రిజిజు ఆరోపించారు. ఇలాంటి చర్యలతో ఓట్లు సాధించుకోలేరని అన్నారు. పతాక శీర్షికల్లో ఉండేందుకు రాహుల్ గాంధీ ఎలాపడితే అలా మాట్లాడుతుంటారని, ఇందువల్ల ఓట్ బ్యాంకు సాధ్యం కాదని పేర్కొన్నారు. బీజేపీ ఎల్లకాలం అధికారంలో ఉండకపోవచ్చని, కాంగ్రెస్ ప్రజావిశ్వాసం చూరగొనవచ్చని, అయితే సంస్థలను గౌరవించడం, నిర్మాణాత్మక రాజకీయాల వల్లే కాంగ్రెస్ ప్రజల విశ్వాసాన్ని చూరగలగుతుందని అన్నారు. విపక్షాలు ప్రజాసామ్యబద్ధంగా చర్చలు

2లో

# అది సుప్రీం తీర్పు...

# నా వ్యక్తిగతం కాదు

న్యూఢిల్లీ: వామపక్ష తీవ్రవాదం బలపడటానికి సల్వా జుడుంపై సుదర్శన్ రెడ్డి ఇచ్చిన తీర్పు కారణమంటూ కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, 'ఇండియా' ఉప రాష్ట్రపతి అభ్యర్థి బి సుదర్శన్ రెడ్డి శుక్రవారంనాడు స్పందించారు. తీర్పు ఇచ్చింది సుప్రీంకోర్టు అని, తాను వ్యక్తిగతంగా ఇచ్చిన తీర్పుకాదని ఆయన వివరణ ఇచ్చారు. డిబేట్‌లో డీసెన్సీ అనేది ఉండాలని, అయితే ఈ విషయంలో హోం మంత్రితో తాను డిబేట్ చేయదలచుకోవడం లేదని మీడియాతో మాట్లాడుతూ అన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికలను రెండు వ్యక్తుల మధ్య పోటీగా చూడరాదని, రెండు సిద్ధాంతాల మధ్య పోటీగానే చూడాలని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఇండియా' కూటమి అభ్యర్థిని ఉద్దేశించి అమిత్‌షా శుక్రవారంనాడు కేరళలో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ, రెడ్డి ఇచ్చిన సల్వాజుడం తీర్పుతో వామపక్ష తీవ్రవాదం బలపడిందని ఆరోపించారు. నక్సలైట్లకు గట్టి మద్దతుదారుడైన సుదర్శన్‌రెడ్డిని విపక్ష 'ఇండియా' కూటమి



ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేసుకుందని అన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో నక్సలైట్లపై పోరాటానికి గిరిజన యువకులతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'సల్వా జుడుం' చట్ట వ్యతిరేకం, రాజ్యాంగ విరుద్ధం అంటూ 2011లో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి తీర్పు ఇచ్చారని గుర్తుచేశారు. ఆయన ఆ తీర్పు ఇవ్వకుంటే, సల్వాజుడం అమల్లో ఉంటే నక్సలైట్ల ఉద్యమం 2020 నాటికే అంతమయ్యేదన్నారు. వామపక్షాల ఒత్తిడితోనే కాంగ్రెస్ పార్టీ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని ఎంపిక చేసిందని ఆరోపించారు.కాగా, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే తమ అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్‌ను నిలబెట్టింది. ఇందుకు ప్రతిగా 'ఇండియా' కూటమి బి.సుదర్శన్ రెడ్డిని బరిలోకి దింపింది. నామినేషన్ల గడువు పూర్తికావడంతో ఇప్పుడు ముఖాముఖీ పోరు నెలకొంది. సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక జరుగనుంది. అదే రోజు ఫలితాలు వెలువడతాయి.

## రాజధానిలో మౌలిక వసతులేవి?

హైదరాబాద్, ఆగస్టు 23 రాష్ట్ర రాజధానిలో కనీస రోడ్ల సదుపాయం, డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి సరఫరా, పార్కులను రక్షించడం వంటి పనులు చేపట్టకపోవడంతో ప్రజల జీవితం నరకప్రాయంగా మారిందని అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. మౌలిక సదుపాయాలపై తాము ప్రశ్నిస్తే రాష్ట్ర మంత్రులు తిడుతూ తమ బాధ్యత తీరిపోయిందనుకుంటున్నారని అన్నారు. చేయాల్సిన పనులు చేసి తర్వాత తమను ఒకటికాదు రెండు తిట్టినా పడతామని కిషన్‌రెడ్డి చెప్పారు. హైదరాబాదులో ఏడాదికిపైగా వీధిలైట్లు లేని దౌర్భాగ్యం నెలకొందని, రోడ్లు అధ్వానంగా మారినా స్పందించేవారు కరువయ్యారని కిషన్‌రెడ్డి దుయ్యబట్టారు. దీనిపై ప్రశ్నిస్తున్న తమ పార్టీ నేతలను ఎక్కడికక్కడ గృహ నిర్బంధం చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు జీహెచ్ఎంసీని అనాథ చేశాయని ఆయన విమర్శించారు. మౌలిక



సౌకర్యాలను గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ భూముల వ్యాపారం మాత్రం బాగా చేస్తోందని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ హయాంలో ఈ వ్యాపారం రిటైల్‌గా జరగ్గా, కాంగ్రెస్ హయాంలో హోల్‌సేల్‌గా సాగుతోందని ఆరోపించారుఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల పోరాటానికి తాము మద్దతిస్తున్నామని కిషన్‌రెడ్డి ప్రకటించారు. బీఆర్ఎస్ హయాంలో ఏర్పాటు చేసిన పీఆర్సీకి అతీగతీ లేకుండాపోయిందన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ హయాంలోనూ అదే పరిస్థితి కొనసాగుతోందన్నారు బీఆర్ఎస్ హయాంలో మూడు డీఏలు చెల్లించలేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మరో మూడు డీఏలు కలి పెండింగ్‌లో ఉన్నవి ఆరు అయ్యాయని చెప్పారు. అందులో ఒక డీఏను 28 వాయిదాల్లో చెల్లిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోందన్నారు. ఇలా అయితేపూర్తి కాంగ్రెస్ హయాంలోపూర్తి చేయడం కష్టమేనని విమర్శించారు.

## పొట్టలో బ్లేడ్ల తొలగింపు

హైదరాబాద్ సిటీ/అడ్డగుట్ట, ఆగస్టు 23 కుటుంబంలో తగాదాతో క్షణికావేశానికి గురైన ఓ ఆటో డ్రైవర్ మింగిన షేవింగ్ బ్లేడ్లను ప్రత్యేక చికిత్స (శస్త్ర చికిత్స లేకుండా)తో మల విసర్జనలో బయటకు వచ్చేలా చేశారు గాంధీ ఆస్పత్రి వైద్యులు. మౌలాలీ హౌసింగ్ బోర్డు కాలనీ వాసి మహమ్మద్ ఖాజా(37)కు భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. కుటుంబంలో గొడవతో క్షణికావేశంలో ఖాజా.. 8 షేవింగ్ బ్లేడ్లు రెండేసి ముక్కలు చేసి మింగాడు. కొద్ది సేపటికి నొప్పి రావడంతో తాను

2లో




## యూరియా కొరత

అధిగమించేందుకు సర్కార్ చర్యలు..!



హైదరాబాద్: రాష్ట్రంలో గతకొన్ని రోజులుగా యూరియా సమస్య హాట్ టాపిక్‌గా మారింది. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించడంలేదని అధికార పార్టీ ఆరోపిస్తుంటే.. మరో పక్క రాష్ట్ర బీజేపీ నేతలు అలాంటిదేమీ లేదని కొట్టిపడేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా రంగంలోకి దిగారు.యూరియాను ఎప్పటికప్పుడు సరఫరా కేంద్రాలకు తరలించేలా అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు.కొన్ని జిల్లాల్లో లారీ

2లో

## పోలీసులంతా ఒక్కటే..




హైదరాబాద్ సిటీ: ఉమెన్ పోలీసులో ఉమెన్ అన్న పదాన్ని వాడకుండా ఉండాలనే ఆలోచనతో తాను ఏకీభవిస్తున్నానని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కఅన్నారు. పురుషులతో సమానంగా విధులు నిర్వహిస్తున్న మహిళలకు తగిన అవకాశాలతో పాటు వారి ప్రత్యేక అవసరాలను దృష్టిలో పెట్టుకోవాల్సిన అవసరముందన్నారు. రాజా బహదూర్ వెంకట్రాం

2లో

## మట్టి గణపతులపై మనసేది..



హైదరాబాద్: పర్యావరణంతో పాటు భూగర్భ జలాశాయాలను కలుషితం చేసే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీవోపీ) గణేశ్ విగ్రహాలను వాడొద్దని, వినాయక చవితి సందర్భంగా వాడవాడలా పర్యావరణ హిత మట్టి గణపతినే వాడాలని ఉన్నత న్యాయ స్థానాలు, పలు స్వచ్ఛంద సంస్థలు పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నా జీహెచ్ఎంసీ అధికారులు ఆ దిశగా దృష్టి సారించడం లేదన్న

2లో

## బిల్లు నుంచి తనను మినహాయించేందుకు ఒప్పుకోని మోదీ

జరపాలని, పార్లమెంటు నిర్వహణలో విపక్షాలు తమ కీలక పాత్రను గుర్తించారని సూచించారు. సభలో చర్చకు ప్రభుత్వం స్వాగతిస్తుందని, అయితే పార్లమెంటును సక్రమంగా పనిచేయకుండా విపక్షాలు అడ్డుకుంటే సమావేశంలో ప్రశ్నించాలనుకునే వారికే నష్టం జరుగుతుందని, ప్రభుత్వానికి కాదని అన్నారు.

## పొట్టలో బ్లేడ్ల తొలగింపు

బతకనని ఏడుస్తుండటంతో భయపడ్డ కుటుంబ సభ్యులు ఈ నెల 16న గాంధీ ఆస్పత్రికి తీసుకొచ్చారు. ఆస్పత్రి జనరల్ మెడిసిన్ విభాగాధిపతి ప్రొఫెసర్ సునీల్ కుమార్ నేతృత్వంలో వైద్య బృందం ఎక్స్‌రే.. తర్వాత సిటీ స్కాన్ తీసి పొట్టలో బ్లేడ్లు ఉన్నట్లు గుర్తించారు. తొలుత ఎండోస్కోపీతో వాటిని బయటకు తీయాలని భావించినా.. ఆ ప్రక్రియలో ఇతర అవయవాలకు అపాయం జరిగి రక్తస్రావమైతే ఇబ్బందిగా మారుతుందని నిర్ణయానికొచ్చారు. ఆహారం, నీరు (నిల్ ఫర్ ఓరల్) ఇవ్వకుండా.. ప్రోటాన్ పంప్ వైద్య ప్రక్రియలో ఇంట్రావీనస్ ద్వారా ద్రావణాలు పంపి.. మల విసర్జనలో బ్లేడ్లు బయటకొచ్చేలా చేశారు. తొలి రోజు కొంత భాగం, రెండో రోజు 90న్న కిందకు జారిన బ్లేడ్లు.. మూడో రోజు రోగి మల విసర్జనలో పడిపోయాయి. మరోమారు రోగికి ఎక్స్‌రే తీసి బ్లేడ్లు లేవని నిర్ధారించుకున్నాక వైద్యులు ఊపిరి పీల్చుకున్నారు. శస్త్ర చికిత్స చేయకుండానే బ్లేడ్లు తొలగించిన వైద్యుల కృషిని అందరూ ప్రశంసించారు. రోగి పూర్తిగా కోలుకోవడంతో ఈ నెల 21(గురువారం) ఆస్పత్రి నుంచి ఆయన్ను డిశ్చార్జ్ చేసినట్లు ఆస్పత్రి అడిషనల్ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సునీల్ శుక్రవారం మీడియాకు చెప్పారు.

## యూరియా కొరత

### అధిగమించేందుకు సర్కార్ చర్యలు..!

అసోసియేషన్స్ మధ్య ఏర్పడిన పోటీతో యూరియా రవాణా నిలిచిపోవడంతో.. ట్రాన్స్‌పోర్ట్ సమస్యను స్వయంగా మాట్లాడి పరిష్కరిస్తున్నారు మంత్రి తుమ్మల. రామగుండం యూరియా ఫ్యాక్టరీతోనూ మంత్రి నిరంతర సంప్రదింపులు జరుపుతున్నారు. శనివారం రామగుండం ఫ్యాక్టరీ ఎండీని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలవనున్నారు. కాగా, సాంకేతిక సమస్య కారణంగా రామగుండం ఫ్యాక్టరీలో యూరియా ఉత్పత్తి నిలిచిపోయిన సంగతి తెలిసిందే. ఉత్పత్తి ప్రారంభం అయితే యూరియా సమస్య కొంతైనా తీరే అవకాశం ఉందని సర్కార్ భావిస్తోంది.

## పోలీసులంతా ఒక్కటే.. ఉమెన్ పదం అవసరం లేదు

వెంకటరామారెడ్డి (ఆర్‌బీవీఆర్‌ఆర్) తెలంగాణ పోలీస్ అకాడమీలో నిర్వహించిన మూడు రోజుల మొదటి మహిళా పోలీసు అధికారుల రాష్ట్రస్థాయి సదస్సు ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు అంకిత భావంతో పనిచేసే సీఎం, కేబినెట్ అందుబాటులో ఉందన్నారు. రాష్ట్రంలో ప్రశాంత వాతావరణం ఉంచేందుకు అంకిత భావంతో కృషి చేస్తున్న పోలీసుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. తెలంగాణలో తీసుకువచ్చిన నూతన యంగ్ ఇండియా స్కూల్స్‌ను అందుబాటులోకి తెచ్చామన్నారు. యంగ్ ఇండియా స్కూల్స్ ద్వారా పోలీసుల పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.మూడు రోజుల పాటు నిర్వహించిన సదస్సులో తీసుకున్న లింగ సమానత్వం, రివార్డ్స్, డ్రస్ కోడ్, సెలవులు వంటి అంశాలపై సానుకూలంగా స్పందించారు. డీజీపీ డాక్టర్ జితేందర్, హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రవిగుప్తా, చీఫ్ ఫారెస్ట్ కన్జర్వేటర్ సువర్ణ, టీజీపీఏ డైరెక్టర్ అభిలాష బిస్త్ తదితరులు మాట్లాడారు. కానిస్టేబుల్ నుంచి డీజీ స్థాయి వరకు 408 మంది మహిళా సిబ్బంది పాల్గొని తమ గళాన్ని వినిపించారన్నారు. సదస్సులో తీసుకున్న నిర్ణయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీజీ శిఖాగోయల్, జైళ్ల శాఖ డీజీ సౌమ్యామిశ్రా, అడితషనల్ డీజీ బాలనాగదేవి, స్వాతి లక్రా తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతులపై మనసేది..

ఆరోపణలు ఉన్నాయి. గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా భారీ ఎత్తున గణేశ్ మండపాలను ఏర్పాటు చేస్తున్నారు. వాటిలో ఎక్కువగా పీవోపీ విగ్రహాలను ఏర్పాటు చేసి ఉత్సవాలను నిర్వహించడానికి అల్వాల్ సర్కిల్ పరిధిలోని యువజన సంఘాలు, అపార్ట్‌మెంట్, కాలనీ సంఘాలు సమాయత్తమవుతున్నాయి. గతంలో పండగకు 10 రోజుల మందే జీహెచ్‌ఎంసీ అధికారుల ఆ?ధ్వర్యంలో మట్టి గణేశ్‌ల వాడకంపై ప్రచార కార్యక్రమాలను చేపట్టేవారు. ఇప్పుడు ప్రస్తుతం జీహెచ్‌ఎంసీ పరిధిలో ఏ సర్కిల్ పరిధిలో కూడా పెద్దగా కనిపించకపోవడం గమనార్హం.పర్యావరణ పరిరక్షణపైన ప్రచారం చేయాల్సిన కాలుష్య నియంత్రణ మండలి(పీసీబీ) అధికారులు ఈ దిశగా చొరువ చూపడంలేదన్న ఆరోపణలు ఉన్నాయి. మట్టి గణపతులను వాడకంపై గతంలో కరపత్రాలతో పీసీబీ అధికారులు ప్రచారం చేసి పీవోపీ వాడకం ద్వారా నీటి వనరులు ఏవిధంగా కలుషితం అవుతాయో వివరించేవారు. ప్రస్తుతం ఎక్కడా కూడా ఈవిధంగా ప్రజలను చైతన్యం పరుస్తున్న దాఖాలాలు కనిపించడంలేదు. ప్రస్తుతం కురిసిన భారీ వర్షాలకు అల్వాల్‌లోని కొత్తచెరువు, చినరాయుని చెరువు, హస్మత్‌పేట్ చెరువులు నిండు కుండల్లా మారియి. ప్రస్తుతం పెద్ద ఎత్తున పీసీబీ తయారు చేసిన గణేశ్ విగ్రహాలను నిమజ్జనం చేయనున్నారు. కొన్ని చెరువుల వద్ద కొలనులు లేకపోవడంతో వారంతా చెరువుల్లోనే నిమజ్జనం చేస్తారు. దీంతో భూగర్భ జలాశయాలు కలుషితం కావడమే కాకుండా చెరువుల్లో ఉండే జలచరాలు చనిపోయే ప్రమాదం ఉంది.

మట్టి గణపతులనే పూజించండి పర్యావరణానికి హాని కలిగించే రంగుల వినాయకులకు బదులుగా పర్యావరణ హితమైన మట్టి గణపతులనే పూజించాలన్నది జీహెచ్‌ఎంసీ నినాదం. వార్డుల వారీగా ఉచితంగా గణపతులను అందజేస్తున్నాం. అల్వాల్ సర్కిల్ పరిధిలో మట్టి విగ్రహాల పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నాం.

## 100% అక్షరాస్యత సాధించడం ఉల్లాస లక్ష్యం - ఉల్లాస్ జిల్లా కోఆర్డినేటర్ విజయకుమార్ రెడ్డి





**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)** గ్రామాల్లో నిరక్షరాస్యులకు చదువు నేర్పడం కొరకు ఉద్దేశించిన వయోజన విద్య కార్యక్రమం ఉల్లాస్ అండర్ స్టాండింగ్ ఆఫ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ ఒకరోజు మండల స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని దేవరుప్పుల మండలంలోని జెడ్పిహెచ్ఎస్ కామారెడ్డి గూడెంలో నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి దేవరుప్పుల మండలంలోని 32 గ్రామపంచాయతీలకు చెందిన 32 మధ్య వివో ఏలు మరియు ఆ గ్రామ పంచాయతీలకు చెందిన ప్రాథమిక పాఠశాలల నుండి ఒక్కో ఉపాధ్యాయుడు చొప్పున మొత్తం 64 మందికి శిక్షణ ఇవ్వడంతో పాటు చదువు నేర్చుకోబోయే వారి కోసం 'అక్షర వికాసం' పాఠ్యపుస్తకాలను, బోధించే వాలంటీ ఉపాధ్యాయుల కోసం 'మార్గదర్శి' పుస్తకాలను, ఉల్లాస్ బ్రోచర్లను పంపిణీ చేశారు. మండలంలోని శిక్షణార్థులు తేదీ 26-08-2025 రోజున వాలంటీర్ టీచర్లకు గ్రామ స్థాయి శిక్షణను అన్ని గ్రామాలలో అందజేస్తారని ఎంఈఓ జి. కళావతి తెలిపారు. క్షణ శిబిరాన్ని సందర్శించిన ఉల్లాస్ జిల్లా కోఆర్డినేటర్ విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, చదువు నేర్చుకోవడం వలన కలిగే ప్రయోజనాలను లబ్ధిదారులకు వివరిస్తే ఈ కార్యక్రమం విజయవంతం అవుతుందని, 100% అక్షరాస్యతను సాధించడం మనందరి లక్ష్యమని, త్వరలోనే 90 రోజుల బోధన కార్యక్రమం మొదలవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి జి తిరుపతిరెడ్డి మరియు జి సుహాసిని ఆర్ పిలువ వ్యవహరించారు. ఏపీఎం శోభ కార్యక్రమానికి హాజరై ఉల్లాసను విజయవంతం చేయాలని సి ఏ లకు సూచించారు. జి రవీందర్ రెడ్డి, బి. యాక స్వామి, జి రామచందర్, ఎం నరసింహులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజల్లోకి వెళ్లి సమస్యలు తెలుసుకోండి

### సూచించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** శనివారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ కార్పొరేటర్ల తో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు విసుగెత్తిపోయారని, ఏ సమస్య కూడా పరిష్కారానికి నోచుకోవడం లేదని కరెంటు, డ్రైనేజ్ ,రోడ్లు ,మంచినీరు వంటి మౌలిక సదుపాయాలు కూడా సరిగ్గా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల్లోకి వెళ్లి పాదయాత్రల ద్వారా వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించే దిశగా కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో ప్రజలు సతమతమైపోతున్నారని, గత పదేళ్లలో కెసిఆర్ ప్రభుత్వంలో ఎంతో ఆనందంగా హాయిగా జీవించేవారని నేడు ఆ పరిస్థితి కానరావడం లేదని, అందరూ కూడా బిక్కుబిక్కుమంటూ బతకాల్సిన పరిస్థితి వచ్చిందని, కనీసం శాంతి భద్రతలు కూడా పట్టించుకునే స్థితికి నోచుకోవడం లేదని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారికి ధైర్యం చెప్పే విధంగా ముందుకు వెళ్లాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా,కార్పొరేటర్లు ముద్దాం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ,మహేశ్వరి శ్రీహరి ,పగుడాల శిరీష బాబురావు , మాజీ కార్పొరేటర్లు, తూము శ్రవణ్ కుమార్ ,పగడాల బాబురావు మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్, కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హైదర్ నగర్ డివిజన్లో పర్యటించిన కార్పోరేటర్ నార్నే శ్రీనివాసరావు



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి)** :హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ కాలనీ లో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు శనివారం కాలనీ లో పర్యటించిన హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, కాలనీ వారి విజ్ఞప్తి మేరకు ఈ రోజు కాలనీ లో జి హెచ్ ఎం సి ఇంజనీరింగ్ అధికారులతో కలసి సమస్యలను వివరించి, త్వరితగతిన పనులను చేపట్టాలని చెప్పడం జరిగింది అని, అలానే ఏ చిన్న సమస్య నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని కార్పొరేటర్ పేర్కొన్నారు. అలానే అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని , ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని చెప్పడం జరిగినది. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని,హా అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదిథుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జి హెచ్ ఎం సి ఇంజనీరింగ్ ఏఈ రాజీవ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై మురుగునీటి సమస్య పరిష్కరించాలని ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ ధర్నా

**ఉప్పల్, ఆగస్టు 23 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ సర్కిల్ రామంతపూర్ కేసీఆర్ నగర్ నుండి నాగోల్ మెట్రో స్టేషన్ వెళ్లేఅంతర్గత ప్రధాన రోడ్డుపైకి మురుగునీరు ప్రవహిస్తుందని పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు నాలుగు నెలలుగా డంపింగ్ యార్డ్ నుండి మురుగు నీరు రోడ్డు పై ప్రవహిస్తున్నది ,రోడ్డుపై వెళ్లే బాటసారిలు, వాహనదారు లు ఈ సమస్యతో అనేక ఇబ్బందులు పడుతున్నారు . మురుగునీరు బట్టల పై పడి దుర్గంధపు వాసనతో ప్రజలు సతమతమవుతున్నారని పేర్కొన్నారు. ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉన్నదిఅధికారులకు చెప్పినప్పటికీ సమస్య పరిష్కారం కావడం లేదని, ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను విజ్ఞప్తి చేశారు .లేని పక్షంలో జిహెచ్ఎంసి ఆఫీస్ ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ నాయకులు ఎర్రం శ్రీనివాస్, కుమారస్వామి, జగన్మోహన్, వెంకట్ చారి, రాజు స్థానికులు పాల్గొన్నారు.



## ఇసుక లోడింగ్ అన్లోడింగ్ కార్మికుల వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం

**ఉప్పల్, ఆగస్టు 23 ( నమస్తే హైదరాబాద్ ):**ఉప్పల్ ఇసుక లోడింగ్ అన్లోడింగ్ కార్మికుల వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం శనివారం జరిగింది. నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు అధ్యక్షులు గంగారం తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జే. వెంకన్న హాజరై మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం సిఐటియు నిర్వహిస్తుందని తెలిపారు. భవన నిర్మాణ కార్మికులకు అడ్డాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, వారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూనియన్ నూతన కమిటీ అధ్యక్షులుగా గంగారాం, ఉపాధ్యక్షులుగా జి. ప్రసాద్, ఆర్. రమేష్, జి. లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శిగా జే. వెంకన్న, సంయుక్త కార్యదర్శిగా కే. నాగరాజు జి శ్రీనివాస్ ఎన్. రవి, కోశాధికారిగా కె. రవి కమిటీ సభ్యులుగా వి. వెంకన్న, నరసయ్య, జై వీరేష్, కే.కృష్ణారెడ్డి తదితరులను ఎన్నుకున్నారు.

ఈ కార్యక్రమంలో భవన నిర్మాణంగా కార్మికులు లోడ్ ఇసుక లోడింగ్ అన్లోడింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు గంగారాం, రమేష్, నాగరాజు, రవి , శ్రీనివాస్ లక్ష్మణ్, కృష్ణారెడ్డి, వీరేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ నగర్ కాలనీ లో పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్.

**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో 124 ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ చాలిస్ మకాన్ కాలనీ లో డ్రైనేజీ పొంగి వరద నీరు రోడ్డుపై ప్రవహిస్తూ ఇబ్బందిగా ఉందని కాలనీ వాసులు సమస్యను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ కాలనీ లో పాదయాత్ర చేసి సమస్యను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీ లో డ్రైనేజీ నుండి నీరు పొంగి రోడ్లపై ప్రవహిస్తూ సమస్యగా ఉందని అన్నారు. వరద నీరును వెంటనే క్లియర్ చేసి సమస్యను పరిష్కరించాలని జల మండలి అధికారులకు సూచించారు. నివాసాలు పెరగడంతో గతంలో నిర్మించిన చిన్న డ్రైనేజీ లైన్ నిత్యం నిండిపోయి సమస్య ఏర్పడుతుంది, కాబట్టి పెద్ద డ్రైనేజీ లైన్ నిర్మాణం కొరకు ఎస్టిమేషన్ వేసి ఇవ్వాలని అధికారులకు తెలియచేసారు. పెద్ద డ్రైనేజీ లైన్ నిర్మిస్తే వరద నీరు రోడ్లపైకి లేదా ఇండ్లలోకి చేరకుండా ఉంటూ, డ్రైనేజీ పొంగే సమస్యకు శాశ్వత పరిష్కారం అవ్వుతుందని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ వర్షాలు కురవడంతో కాలనీలలో వరద నీరు రోడ్లపై ప్రవహిస్తూ సమస్యలు వస్తున్నాయని, వాటిని కూడా జి.ఎచ్.ఎం.సి, మాన్ సున్ మరియు హైడ్రా సిబ్బంది సకాలంలో స్పందించి వెంటనే పరిష్కరిస్తున్నారని అన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎటువంటి ఇబ్బందులు కలిగిన,(ఎలక్ట్రికల్, రోడ్డు, డ్రైనేజీ, మంచి నీటి) వంటి సమస్య లు ఎదురైన, వెంటనే సంబంధిత అధికారులకు గాని, మాకు గాని, మా కార్యాలయంకు గాని సంప్రదించాలని తెలియచేసారు. అదేవిధంగా వర్షాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, జిహెచ్ఎంసి అధికారులు మరియు మాన్ సున్ ఎమర్జెన్సీ టీమ్ , డిజాస్టర్ మేనేజ్మెంట్



సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎటువంటి ఇబ్బంది లేకుండ చూడలని తెలియచేసారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, మల్లేష్, ప్రభాకర్, వాలి నాగేశ్వరరావు, భిక్షపతి, మల్లేష్, మధులత, నస్రీన్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన సిపిఐ పార్టీ నాయకులు



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండలం కేంద్రంలోని భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి మృతి చెందాడు. శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి లాల్ సలాం కామ్రేడ్ అంటూ ఘనంగా నివాళులర్పించిన. జనగాం జిల్లా రైతు సంఘం నాయకులు బిల్లా తిరుపతిరెడ్డి, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి జీడి ఎల్లయ్య. మండల కార్యదర్శి హమాలీ సంఘం యాదగిరి , రమేష్, తదితరులు పాల్గొన్నారు,

# గ్రామాల్లో యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట గోపి



**నాగారం నమస్తే హైదరాబాద్: (ఆగస్టు 23)** గ్రామాల్లో అంటు వ్యాధులు విష జ్వరాలు ప్రబలకుండా ఉండాలంటే వెంటనే పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట గోపి అన్నారు.ప్రజా సమస్యలపై సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా శనివారం నాగారం మండల పరిధిలోని మామిడిపల్లి,డి.కొత్తపల్లి గ్రామాల్లో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అంటువ్యాధులు విష జ్వరాలు రాకుండా ఉండాలంటే పారిశు ద్ధ్య పనులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మామిడిపల్లి గ్రామంలో మురుగు కాలువలు నిర్మాణం చేయకపోవడంతో బజారులన్నీ బురదమయంగా మారాయని అన్నారు. గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో వీధిలైట్లు మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని అన్నారు. ఫణిగిరి నుండి మామిడిపల్లి వరకు బీటీ రోడ్డు పూర్తిగా ధ్వంసం అయ్యి గుంతల మయంగా మారిందని వెంటనే రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు వితంతు వికలాంగుల వృద్ధాప్య పెన్షన్లు ఇవ్వడం లేదని ప్రజలు సర్వే బృందం వద్ద ఆవేదన వెలిబుచారని తెలిపారు. పాలకులు మారుతున్న ప్రజల జీవితాల్లో మార్పులు మాత్రం రావడం లేదని అన్నారు.ఓట్లప్పుడు ఉన్న శ్రద్ధ ప్రజలకు సమస్యలు వస్తే పట్టించుకునే పరిస్థితి లేదని తెలిపారు. రైతాంగానికి ఎరువులు యూరియా కొరత తీవ్రంగా ఉందని సర్వే బృందం ఎదుట వాపోయారు. రైతు ప్రభుత్వం అని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం యూరియా కొరతను తీర్చడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. నియోజకవర్గం కేంద్రమైన తుంగతుర్తికి డి కొత్తపల్లి నుండి వెళ్లాలంటే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. వరదలు వచ్చిన సందర్భంలో డి కొత్తపల్లి గ్రామంలోని కల్వర్టు వద్ద వరద ఉధృతి పెరగడంతో రాకపోకలకు ఆటంకాలు ఏర్పడుతున్నాయని తెలిపారు. వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ప్రజలు తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రానికి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యానాల చంద్రారెడ్డి నగర్ లో వీధిలైట్లు వెలగకపోవడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతూ ప్రజలు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉందన్నారు. గ్రామాలకు ప్రత్యేక అధికారుల పాలనలో నిధులు సకాలంలో కేటాయించకపోవడంతో మౌలిక సదుపాయాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించి ప్రజాప్రతినిధులతో పాలన కొనసాగించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం సిపిఎం మండల కార్యదర్శి దేవరకొండ యాదగిరి సిపిఎం మండల కమిటీ సభ్యులు కడియం కుమార్,గుడిపూరి వెంకటేశ్వర్లు కండే బిక్షం నాయకులు దేవరకొండ వెంకన్న, కండి పద్మ మొలకపురి వెంకన్న లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్య యత్నానికి పాల్పడిన వృద్ధురాలు కాపాడిన మడికొండ పోలీసులు




**కాజిపేట్ ఆగస్టు 23 నమస్తే హైదరాబాద్** హనుమకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండ అయోధ్య పురం రైల్వే గేట్ వద్ద 70 ఏళ్ల వృద్ధురాలు, ఆత్మహత్యాయత్నం ఆయోధ్యాపురం రైల్వే గేట్ వద్ద ఘటన వెంటనే స్పందించిన మడికొండ పోలీస్ బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్స్ గోవర్ధన్, నవీద్ అలీ లు, రైల్వే గేట్ సిబ్బంది సహకారంతో ఆమె ప్రాణాన్ని కాపాడారు.

తదుపరి ఆమెను వారి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది ఈ సంఘటనలో రైల్వే సిబ్బందికి మరియు పోలీస్ సిబ్బందికి కాంగ్రెస్ నాయకులు బైరి లింగం కి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు

# కార్యనిర్వాణాధికారి (ఈ. ఓ) గా పదోన్నతి పొందిన పెద్ది గారి శ్రీకాంత్

**– దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, దేవాదాయ శాఖ కమిషనర్ వెంకటరావు చేతులమీదుగా ఉత్తర్వులు తీసుకున్న పెద్ది గారి శ్రీకాంత్**



**ఉప్పల్, ఆగస్టు 23 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ ఎన్జీఆర్ఐ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న పెద్ది గారి శ్రీకాంత్ కు



కార్యనిర్వాహణాధికారి ( ఈ.వో ) గా పదోన్నతి లభించింది.తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్ రావు చేతుల మీదుగా కార్యనిర్వహణాధికారి( ఈ.ఓ) గా పదోన్నతి ఉత్తర్వు పత్రాన్ని పెద్ది గారి శ్రీకాంత్ తీసుకున్నారు. దేవాదాయ శాఖలో 23 సంవత్సరాల క్రితం చేరిన పెద్ది గారి శ్రీకాంత్ గత 18 సంవత్సరాలుగా ఎన్ జి ఆర్ ఐ. శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నారు. కార్యనిర్వాహణాధికారిగా పదోన్నతి పొందిన పెద్ది గారి శ్రీకాంత్ ను దేవాదాయ శాఖ అధికారులు సిబ్బంది అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# సిబ్బంది కోసం హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసిన కమిషనర్



**ఘట్కేసర్ ఆగస్ట్ 23 (నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వందరోజుల ప్రణాళికలో భాగంగా కమిషనర్ పి రాజేష్ మున్సిపల్ ఆవరణలో పంప్ ఆపరేటర్లు, పారిశుద్ధ సిబ్బందికి, ఎలక్ట్రీషన్ సిబ్బందికి, ఆరోగ్య పరీక్షలు కోసం ఈ ఎస్ ఐ హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది. రాజేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్వస్థతతో ఉండాలని, సిబ్బంది మేము అంతా ఒకే కుటుంబమని, వారు బాగుంటేనే మున్సిపాలిటీ బాగుంటుందని, సిబ్బందికి ఎలాంటి ఇబ్బందుల్లోన తమకు తెలియజేయాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఎస్ఐ టీమ్ మెంబర్స్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ రాజీవ్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, వార్డ్ ఆఫీసర్లు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రాజేష్, జవాన్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ శాఖ కన్వీనర్ గా ఎల్లగోని ప్రకాష్ గౌడ్



**ఉప్పల్, ఆగస్ట 23 ( నమస్తే హైదరాబాద్):** భాగ్యనగర్ గణేష్ ఉత్సవా సమితి ఉప్పల్ శాఖ ప్రస్తుత కన్వీనర్ అరటికాయల వంశీకృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎల్లగొని ప్రకాష్ గౌడ్ ని ఏకగ్రీవంగా ఉప్పల్ శాఖ కన్వీనర్ గా ఎన్నుకున్నారు. ఉప్పల్ భాగ్యనగర్ గణేష్ ఉత్సవా సమితి ప్రతినిధులు మల్కాజ్గిరి పార్లమెంట్ కో కన్వీనర్ రెవెల్లి రాజు, ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ చల్ల ప్రభాకర్ ల సమక్షంలో ప్రకటించారు. ఈ సమావేశంలో ఉత్సవ సమితి పెద్దలు గొరిగే కృష్ణ, మహంకాళి లక్ష్మణ్ ముదిరాజ్,



రావుల బాలకృష్ణ గౌడ్, బొంగు రమేష్ గౌడ్, యు. బి. చారి, ఉత్సవ సమితి ప్రతినిధులు,మార్నెని ఫణిందర్, రెడ్డి గారి దేవేందర్ రెడ్డి, బోరంపేట మురళి కృష్ణ, గొరిగే వెంకటేష్, వర్కల రాజేందర్ గౌడ్, తీగ విట్టల్ రావు, దువ్వాల రమేష్, నామ శ్రావణ్, ఆకుల రాకేష్, ఈదులకంటి నవీన్ గౌడ్, ఆకుల రిషికేష్, గుండె పునేందర్, తలారి విజయ్, దాడి సునీల్, సప్పిడి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్ఫేర్ అసిస్టెంట్ నుంచి ఉపాధ్యాయుడిగా కావిటి సురేష్

ఆంధ్రప్రదేశ్ మెగా డీఎస్సీ ఫలితాల్లో ప్రకాశం జిల్లా పామూరు పట్టణానికి చెందిన కావిటి సురేష్ సత్తా చాటారు. జిల్లా స్థాయిలో 5 వ ర్యాంకుతో ప్రభుత్వ స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ సైన్స్) ఉపాధ్యాయుడిగా(ఎస్ ఎ)గా ఎంపికయ్యారు. అయితే ఇప్పటికే కావిటి సురేష్ గ్రామ సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్ విధులు నిర్వహిస్తున్నారు. ప్రజలకు సేవా దృక్పథంతో బాధ్యతలు నిర్వహిస్తూ లక్ష్యాన్ని మరవకుండా క్రమశిక్షణ, కృషి, పట్టుదలతో చదివి ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యాడు. పలువురు మిత్రులు కావిటి సురేష్ కి అభినందనలు తెలిపారు.

## నాగారం సబ్ ఇన్స్పెక్టర్ ను సన్మానించిన మండల కాంగ్రెస్ నాయకులు




**నాగారం నమస్తే హైదరాబాద్: (ఆగస్టు 23)** నాగారం మండల పరిధిలోని పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తు నేర నియంత్రణ విభాగం లో శాంతి భద్రత పరిరక్షణ లో ఉత్తమ విధులు నిర్వహిస్తున్న ఎస్సై ఐలయ్యను ఉత్తమ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా ఎంపికైనందుకు గాను వారికి మండల కాంగ్రెస్ సమక్షంలో శనివారం సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగారం గ్రామ శాఖ అధ్యక్షులు మంగదుడ్ల దశరథ మండల నాయకులు కడారి సోమయ్య చిప్పలపల్లి మాల్సూర్ భద్రి చిప్పలపల్లి ఉపేందర్ చంద్రశేఖర్ చిప్పలపల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

## రాఘవేంద్ర నగర్ లో మిగిలిపోయిన రోడ్డును త్వరలోనే వేయిస్తాం కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్



**ఉప్పల్, ఆగస్టు 23 ( నమస్తే హైదరాబాద్ ):** నాచారం డివిజన్ రాఘవేంద్ర నగర్ లో దాదాపుగా సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తయ్యాయి. పోచమ్మ గుడి నుండి అన్నపూర్ణ కాలనీ పార్క్ రోడ్డు వరకు సిమెంట్ రోడ్డు వేయవలసి ఉన్నది.

మిగిలిన రోడ్డును త్వరగా వేయించాలని కాలనీవాసులు శనివారం నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ను వారి నివాసంలో కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ తప్పకుండా త్వరలోనే సిమెంట్ రోడ్డు వేయిస్తామని కార్పొరేటర్ హామీ ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వై.యాదగిరి,మారయ్య, అశోక్,ఎం.యాదగిరి,పెంటయ్య,ప్రభాకర్, రాజ్ కుమార్,లక్ష్మణ్,శ్రీనివాస్ చారీ, ఎన్ యాదయ్య,ఇలాపురం, పరమేష్,పరశు రాం, నవీన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## జోహార్ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి




**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** మేడిపల్లి మండలం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇందిరానగర్ కాలనీ చౌరస్తాలో సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ అగ్రనేత కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి గారికి మృతి పట్ల సిపిఐ నేతలు నివాళులు అర్పించి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి గారి మరణం సిపిఐ పార్టీ నాయకులకు తీరని లోటు అని కామ్రేడ్ సుధాకర్ రెడ్డి గారు సమాజంలో పేదలు, కార్మికులు, రైతులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల కోసం గట్టిగా పోరాడినవారు. విద్యుత్ చార్జీలు పెంపు, రైతు సంక్షోభం, కార్మిక హక్కులు, వ్యక్తుల ఆర్థిక, సామాజిక హక్కుల రక్షణకు ఆయన అఖండ పోరాటం సాగించారు. ముఖ్యంగా, 21 ఏళ్లకు ఓటు హక్కు ఉండేది దేశంలో రెండు దశాబ్దాల పాటు ఆయన 18 ఏళ్లకు ఓటు హక్కు కల్పించే ఉద్యమంలో కీలకంగా నిలిచి యువజన రాజకీయ హక్కులకు గట్టిగా నిలిచారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. మండల సహాయ కార్యదర్శిలు సిహెచ్ మాధవి, జి నాగరాజు, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు బాపిరాజు, బీసీ సంఘం జిల్లా నాయకులు కె. ప్రమీల, బి కే ఎం యు మండల అధ్యక్ష కార్యదర్శులు కె.మహాలక్ష్మి ,బి.ఐలయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి అన్వర్, మండల కౌన్సిల్ సభ్యులు నర్సమ్మ, ఇస్తారి, సోమరాజు, పి ఆండాలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చిల్కానగర్ డివిజన్ ప్రశాంత్ నగర్ లో సిసి రోడ్డు పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్

-ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కార్పొరేటర్ బన్నాల

-సిసి రోడ్డు నిర్మాణ పనులో నాణ్యత ప్రమాణాలు పాటించాలి : కార్పొరేటర్ బన్నాల





**ఉప్పల్, ఆగస్టు 23 ( నమస్తే హైదరాబాద్):** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ శనివారం జిహెచ్ఎంసి అధికారులు, కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి ప్రశాంత్ నగర్ కాలనీలో సుమారు 18 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిసి రోడ్ పనులను పర్యవేక్షించారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ సమయంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు పర్యవేక్షణ ఉండాలని, కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని, కాలనీలో ఉండే ప్రజలకు నిర్మాణ సమయంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని, నాణ్యత ప్రమాణాలలో ఎటువంటి జాప్యం జరిగిన కఠిన చర్యలు తప్పవని అన్నారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏ.ఈ. రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, చేర్యాల శ్రీనివాస్, మాస శేఖర్, బాలకృష్ణ గౌడ్, శ్యామ్, బీరప్ప గడ్డ బాలు, బంటి గౌడ్, ప్రశాంత్ నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు విజయ్ మోహన్, జి.ఎస్. కృష్ణ స్వామి, ముత్యం రెడ్డి సుబ్బారెడ్డి, శాస్త్రి, లక్ష్మీ భూమేష్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శివ శంకర మహా మాయి దేవాలయం లో ఘనంగామహా మాయి దేవి విశేషపూజలు, అన్నప్రసాద వితరణ





**ఉప్పల్, ఆగస్టు 23 ( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ లోని శ్రీ శివ శంకర మహా మాయి దేవాలయం లో శ్రావణ మాస అమావాస్య సందర్బంగా అమ్మవారి విశేష పూజలు, అన్న ప్రసాద వితరణ జరిగింది.ఈ కార్యక్రమం లో దేవాలయ సభ్యులు ఉప్పొజి బలవంత చారి,బిక్షపతి,రాజగోపాల చారి,ప్రశాంత్, పవన్,చోల్లేటి పురుషోత్తం చారి,బ్రహ్మచారి,శ్రీనివాస్,శ్రీధర్,ప్రణవ్,రోహన్, పాలేర్ల గోపి,సతీష్,రాజు, శ్రీనివాస్,బజార్ జగనాథ్ గౌడ్,శ్రీనివాస్, కృష్ణ రెడ్డి,సాగర్,దాసోజు ప్రవీణ్,కృష్ణ రెడ్డి,మామిల్ల బాలరాజ్,జగన్,యాపురం శ్రీనివాస్,గుండాల అనిల్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి,నర్సింహా చారి,తీగ విట్టల్ రావు,నర్సింగ్ రావు,తురాయి దాస్,మహేష్,జగన్,బిక్షపతి,రామ్ ప్రకాష్,గోపి చారి,పసుపు నేటి రమేష్,వెంకటయ్య,కుమార్,భాస్కర్,చారి,పావయ్యగౌడ్,గురువయ్య గౌడ్,రాజు,సందీప్,మహేష్ కుమార్,భవాని శంకర్,బింగి దశరత్ గౌడ్,మాడువు లక్ష్మణ్, సంతోష్ కుమార్,బంటి,శ్రీను,శ్రీనివాస్ గౌడ్,గణేష్ గౌడ్,యది గౌడ్,వెంకటేష్,తదితర భక్తులు పాల్గొన్నారు.

# దళితులకు వరంగా రాజీవ్ కళ్యాణ మండపం





**ఉప్పల్, ఆగస్టు 23 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ లోని దళితులకు త్వరలోనే రాజీవ్ కళ్యాణ మండపం అందుబాటులోకి రానుంది. హరిజన బస్తీలో రూ.కోటి 27 లక్షలతో రాజీవ్ కళ్యాణ మండపం నిర్మాణం పనులు వేగంగా సాగుతున్నాయి.కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి శనివారం మండప నిర్మాణ పనులను పరిశీలించారు. పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

మండప నిర్మాణాన్ని గతంలో రూ.42 లక్షలతో చేపట్టారు. ఇటివల మరో రూ.85లక్షలతో పనులను చేపట్టగా వేగంగా సాగుతున్నాయి.

ఈ కార్యక్రమం లో మున్సిపల్ డి.ఈ. వెన్నెల గౌడ్ ,ఏ.ఈ. రాజ్ కుమార్ ,బాకారం లక్ష్మణ్ ,ఏసూరి యాదగిరి ,లింగంపల్లి రామకృష్ణ ,ఆకారపు అరుణ్,ఈగ ఆంజనేయులు ముదిరాజ్,సల్లా ప్రభాకర్ రెడ్డి,గుండె అశోక్,తోకట నరేష్,తోకట నర్సింగ్,సి డి వెంకటేష్,బకారం వెంకటేష్,తోకట రాజు,బకారం అరుణ్,గుడిస్స రాజు,ఒకాస్ నరేందర్,సీదు గుండె సాయి,గుండె పుణేందర్,మండల్ నాగరాజు,బోడిగ మల్లేష్ గౌడ్,బకారం మల్లికార్జున్,తోకట కన్నా గుండె సాయిలు,ప్రేమ్,అఫ్గల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు తాగే మంచినీటి ట్యాంకులో పురుగులు మందు కలిపిన ఉపాధ్యాయులు.

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జరిగిన విద్యార్థుల అస్వస్థత ఘటన వెనుక అసలు కథ అందర్నీ షాక్ అయ్యేలా చేసింది.. ప్రభుత్వ ఉపాధ్యాయుల మధ్య విభేదాలే ఆ విద్యార్థుల ప్రాణాలకు ముప్పు తెచ్చినట్టు జిల్లా కలెక్టర్ పరిశీలనలో తేలింది.. విద్యార్థులు తాగే వాటర్ ట్యాంక్ లో పురుగుల మందు కలిపినట్లుగా గుర్తించారు.. ఆ దారుణానికి ఒడిగట్టిన ఉపాధ్యాయుడు సహా నలుగురిని సస్పెండ్ చేశారు.. మరోవైపు పోలీస్ విచారణ కొనసాగుతోంది. ఈ ఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్లో జరిగింది.. శుక్రవారం కలుషిత మంచినీరు సేవించి 11 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.. వారిని వెంటనే ఆస్పత్రికి తరలించడంతో ప్రాణాపాయం తప్పింది. పిల్లలు అస్వస్థత గురయ్యారని తెలియగానే భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే శనివారం పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు.. ఈ ఘటనపై ఆరా తీయడంతో అసలు కథ బయటపడింది. ఇదే పాఠశాలకు చెందిన రాజేందర్ అనే సైన్స్ ఉపాధ్యాయుడు మంచినీటిలో మోనో పురుగుల మందు కలపడంతో విద్యార్థులు ఆ నీటిని తాగి అస్వస్థతకు గురయ్యామని తెలిపారు. పంతులు మధ్య విభేదాల నేపథ్యంలో ఉద్దేశపూర్వకంగానే పురుగుల మందు కలిపినట్లు గుర్తించారు..

పంతుళ్ల మధ్య గొడవలతో తమను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు..తమను ఇష్టం వచ్చినట్లు కొడుతున్నారని తెలిపారు..అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో ముగ్గురు ఉపాధ్యాయుల మధ్య తరచూ జరుగుతున్న గొడవలే దీనికి కారణమని ఎమ్మెల్యేకి తెలిపారు. వాళ్ల మధ్య వ్యక్తిగత గొడవ కారణంగా రాజేందర్ అనే ఉపాధ్యాయుడు మంచినీటి ట్యాంకులో మోనో పురుగుల మందు కలిపి అనుమానం రాకుండా చేసేందుకు అనంతరం దాన్ని విద్యార్థుల దుప్పట్లపై చల్లాడని తెలిపారు.. చూసిన విద్యార్థులను బెదిరించి ఈ విషయం బయటికి చెప్తే కొడతానని హెచ్చరించాడని తెలిపారు. రాజేందర్ ఎవరికి అనుమానం రాకుండా అస్వస్థత గురైన విద్యార్థులతో పాటు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో చేరి వైద్యసేవలు పొందుతున్నాడని తెలిపారు.

5లో

# ఎస్.ఐ సాయిబాబా ను మర్యాదపూర్వకంగా కలిసిన

## వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం.







**నమస్తే హైదరాబాద్ :** వరంగల్: వర్ధన్నపేట నియోజకవర్గం, వర్ధన్నపేట మండల కేంద్రంలో వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ కు సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఎస్.ఐ ఎన్. సాయిబాబా ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువ తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం,ముంజ కృష్ణ గౌడ్,ఎర్ర శ్రీకాంత్, భూక్య బాలు, వాంకుడోత్ రాము యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు...

# జనహిత పాదయాత్రపై వరంగల్ జిల్లా కాంగ్రెస్ నేతల సమీక్ష..









**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ పీసీసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న జనహిత పాదయాత్రపై ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, ముఖ్యనేతల సమక్షంలో విశ్లేషణాత్మక సమీక్షా సమావేశం జరిగింది.ఈ సమావేశానికి రాష్ట్ర మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ , మంత్రివర్యులు సీతక్క హాజరయ్యారు. పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి సహచర ఎమ్మెల్యేలతో పాటు, ఎంపీ, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, కీలక నాయకులతో కలిసి పాల్గొన్నారు..సమావేశంలో నేతలు మాట్లాడుతూ – జనహిత పాదయాత్ర ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఇంటికీ చేరేలా కృషి చేయాలని నిర్ణయించారు. గ్రామ స్థాయి వరకు ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడమే కాకుండా, వాటి పరిష్కారానికి పార్టీ బలమైన వేదికగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ పేర్కొంటూ జనహిత పాదయాత్రను ప్రజా ఉద్యమంలా మార్చాలి. ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడు ఉత్సాహంతో పనిచేస్తే కాంగ్రెస్ పార్టీకి లభిస్తున్న ఆదరణ మరింత పెరుగుతుంది అని అన్నారు.మంత్రివర్యులు సీతక్క మాట్లాడుతూ %–% జనహిత పాదయాత్ర ద్వారా మహిళల సమస్యలు, గిరిజన ప్రాంతాల సమస్యలు, రైతుల కష్టాలు, యువత అభ్యున్నతి అంశాలను నేరుగా ప్రజలతో చర్చిస్తాం. ఈ యాత్ర ద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రజల మనసులు గెలుచుకుంటుంది” అని స్పష్టం చేశారు..ఈ సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ %–% పాదయాత్రలు ప్రజలకు చేరువ అయ్యే శక్తివంతమైన వేదిక. మన ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల స్ఫూర్తి, ఉద్దేశ్యాన్ని ప్రతి ఇంటికి తీసుకెళ్లి ప్రజల్లో నమ్మకం పెంచడానికి కాంగ్రెస్ శ్రేణులు కట్టుబడి పనిచేయాలి” అని పిలుపునిచ్చారు..

సమావేశంలో ఎంపీ, ఎమ్మెల్యేలు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మండల స్థాయి ముఖ్యనాయకులు పాల్గొని, రాబోయే రోజుల్లో పాదయాత్ర విజయవంతంగా నిర్వహించడానికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశారు.

# తనకల్లు మండలంలో వికలాంగుల పింఛను కొరకు ప్రెస్ మీట్

## నిర్వహించిన వైఎస్ఆర్సీపీ కన్వీనర్ మబ్బు అశోక్ వర్ధన్ రెడ్డి




**నమస్తే హైదరాబాద్ :** తనకల్లు మండలంలో స్థానిక సంజీవరెడ్డి మిషన్ నందు పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది కూటమి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం వికలాంగులు ఒంటరి మహిళలు పింఛన్లు తొలగించామని నోటీసులు పంపడం జరిగింది ప్రభుత్వం కొత్త పింఛన్లు ఇవ్వకపోగా ఉన్న పింఛన్లను తొలగించడం వికలాంగుల పట్ల ఒంటరి మహిళల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో ప్రజల అర్థం చేసుకోవాలి పేద నిరుపేద కుటుంబాలు బజారున పడే అవకాశం ఉంది పేదల పట్ల ఈ విధమైన వైఖరి సరైన పద్ధతి కాదు వికలాంగులు ఏ పని చేసుకోలేక పింఛన్ మీదే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు అటువంటి సమయంలో పింఛన్లు తొలగించడం చాలా దారుణం ప్రభుత్వం వెంటనే స్పందించి పునరుద్ధీకరణ చేయాలని డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో వికలాంగులను ఒంటరి మహిళలను ఐక్యం చేసి ప్రభుత్వం మీద పోరాటం కొనసాగిస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తనకల్లు మండల వైఎస్ఆర్సీపీ కన్వీనర్ అశోక్ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వికలాంగుల పింఛన్లును తొలగించడం సరి కాదు అన్నారు. వెంటనే అర్హులైన ప్రతి ఒక్క వికలాంగులకు ఈ ప్రభుత్వం పింఛన్లు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తనకల్లు మండల వైఎస్ఆర్సీపీ నాయకులు దేశాయి భక్తవత్సల రెడ్డి దేశాయి సంజీవరెడ్డి హరినాథ్ రెడ్డి లక్ష్మీ నారాయణ రెడ్డి ఇందుకూరి విశ్వనాథ్ రెడ్డి విశ్వనాథ్ రెడ్డి సూర్యనారాయణ నరేంద్ర ప్రకాష్ పూలశంకర తాహిర్ విశ్వనాథ్ రెడ్డి లక్ష్మీరెడ్డి రెడ్డప్పరెడ్డి నరసింహారెడ్డి సుధాకర్ కుమార్ చంద్ర కొండయ్య లక్ష్మయ్య హరినాథ్ శ్రీనివాసులు కుమార్ సునీల్ రెడ్డి శివరామ్ రెడ్డి శంకర్ రెడ్డి రమేశ్ నాయక్ బిస్ నిజాం నరసింహులు సాలెమ్మ ఆదెమ్మ పవిత్ర రమాదేవి భారతి మరియు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

---

విషయం బయటకి తెలియడంతో స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ , ఎస్పీ కిరణ్ కారే హాస్టల్‌ను తనిఖీ చేశారు.. ఈ ఘటన పై ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ పురుగుల మందు కలిపిన ఉపాధ్యాయుడు రాజేందర్‌తో పాటు వేణు, సూర్య ప్రకాష్, వంట మనిషి రాజేశ్వరిని తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు.. ఇలాంటి ఘటనలకు పాల్పడితే ఉద్యోగం నుండి తొలగించడంతో పాటు పోలీస్ కేసులు నమోదుచేసి రిమాండ్ చేస్తామని హెచ్చరించారు.. ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ అంతర్గత విబేధాలతో విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తే కఠినచర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రతి హాస్టల్‌ను ప్రత్యేక అధికారులు, పోలీస్ సిబ్బందితో తనిఖీలుచేసి విద్యార్థులతో ముకాముఖి కావాలని, వారి సమస్యలను తెలుసుకుని తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అస్వస్థతకు గురైన విద్యార్థులకు ప్రధాన ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు.

# పిల్లలకు ఆప్షన్ ఇవ్వొద్దు..

**తల్లిదండ్రులకు ఏది మంచి అనిపిస్తే అదే నేర్పించండి..**

**గట్స్ తైకాండో అకాడమీ ఫౌండర్అండ్ డైరెక్టర్ మాస్టర్ చరణ్..**

**గోల్డ్ మెడలిస్ట్ విద్యార్థులకు సన్మానం..**

**ముఖ్య అతిథులుగా పీర్జాదిగూడ కాంగ్రెస్ అధ్యక్షులు తుంగతుర్తి రవి..**

**జాతీయ, అంతర్జాతీయ స్టేట్, జిల్లా లో గెలుపొందిన గట్స్ తైకాండో అకాడమీ విద్యార్థులు.**



**నమస్తే హైదరాబాద్ (మేడిపల్లి ):** మీకు ఏది నచ్చితే అదిచేయండి అంటూ తల్లిదండ్రులు పిల్లలకు కు ఆప్షన్ ఇవ్వొద్దని గట్స్ తైకాండో అకాడమి ఫౌండర్, డైరెక్టర్ మాస్టర్ చరణ్ కోరారు. ఈ సందర్భంగా శనివారం సీపీఆర్ఐ రోడ్ లో గట్స్ తైకాండో అకాడమీలో జాతీయ, అంతర్జాతీయ స్టేట్ లెవెల్, జిల్లా లెవెల్ గోల్డ్ మెడలిస్ట్ విద్యార్థులకు పీర్జాదిగూడ కాంగ్రెస్ అధ్యక్షులు తుంగతుర్తి రవి పాల్గొని ప్రశాంస పత్రాలు అందజేశారు. తుంగతుర్తి రవి మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుండే ఫిట్ నెస్ అవసరమని అన్నారు. మాస్టర్ చరణ్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు ఆప్షన్ ఇవ్వొద్దని తల్లిదండ్రులకు ఏది మంచి అనిపిస్తే అదే వారికి అలవాటు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం లో గట్స్ తైకాండో అకాడమీ మాస్టర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయుడు విద్యా వెంకట్ ని పరామర్శించిన జనసేన నాయకులు : ప్రేమ కుమార్



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి) :** ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సీనియర్ పాత్రికేయుడు విద్యా వెంకట్ కూకట్‌పల్లి రాందేవ్ రావు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న జనసేన పార్టీ కూకట్‌పల్లి ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్, వేముల మహేష్, పులగం సుబ్బు శుక్రవారం హాస్పిటల్‌కు వెళ్లి వెంకట్ ని పరామర్శించారు. అనంతరం ఆస్పటల్ వైద్యులను కలుసుకొని విద్యా వెంకట్ కి మెరుగైన వైద్యం ఇవ్వాలని వారు త్వరగా కోలుకోవాలని కోరారు.

# మోతాదు మించితే ముప్పే

పంటల సాగులో మోతాదుకు మించిన ఎరువులు, పురు గుల మందులు వినియోగిచవద్దని వ్యవసాయాధి కారులు సూచిస్తున్నా రైతులు పాటించడం లేదు. జిల్లాలో అన్నదాతలు తెల్లబంగారాన్ని అధిక విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా పత్తి 3,29,184 ఎకరాల్లో, కంది 27,178 ఎకరాల్లో, సోయా 2872 ఎకరాల్లో, మొక్కజొన్న 4610 ఎకరాల్లో, పెసర 617 ఎకరాల్లో సాగుచేస్తున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు కొంత మేర దెబ్బతీశాయి. ఈ కారణంగా పలు ప్రాం తాల్లో పత్తి మొక్కల ఎదుగుదల తగ్గిపోయింది. చీడపీ డల బెడద కూడా అధికంగా ఆశించే ప్రమాద ముంది. దీందో రైతులు ఇప్పటి నుండే రసాయన ఎరువుల వాడకంపై దృష్టి పెడుతున్నారు. పంటల సాగులో మోతాదుకు మించిన ఎరువులు, పురుగుల మందులు వినియోగించ వద్దని వ్యవసాయ అధికారులు తరచు రైతులకు సూచనలు అం దిస్తున్నా మందుల పిచికారీలో జాగ్రత్తలు పాటించడంలేదు. అధిక మోతాదుల్లో రసాయన ఎరువు లు, పురుగుల మందులు విచక్షణారహితంగా వినియోగిస్తున్నందున రైతులు ఏటా పంటల దిగుబడి తగ్గి ఆర్థికంగా నష్టపోవల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. రసాయనాల ఎరువులు వాడకంవల్ల వేల రూపాయలు వృధా తప్ప ఎలాంటి లాభం లేదన్న విషయాన్ని రైతులు తెలుసుకోవడంలేదు. సేంద్రియ ఎరువుల వినియోగంపై దృష్టి సారిస్తే తక్కువ పెట్టుబడితో అ?ధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. ముఖ్యంగా సీజన్‌కు అనుగుణంగా రైతులు వివిధ రకాల పంట సాగు చేస్తారు. అయా పంటలను ఆశించే తెగుళ్ళను నివారించెందుకు రైతులు విచ్చలవిడిగా ఎరువులు, పురుగుల మందులు వినియోగిస్తున్నారు. దీంతో రైతులపై అదనపు బారం పడుతుంది. మార్కెట్లో వస్తున్న కొత్త రకం ఎరువులు, పురుగుల మందులను తక్కువ ధరలకు అందిస్తుండడంతో రైతులు తీవ్రంగా మోసపోతున్నారు. వివిద రకాల కంపెనీల డీలర్లు రైతుల అమాయకత్వాన్ని ఆసరగా తీసుకుని ఎరువులు, పురుగు మం దులను అంటగుడుతున్నారు. వ్యవసాయ అధికారుల సూచనలు తీసుకోకుండా మందులను వాడుతుండడంతో పురుగుల నివార నేమో గాని ఉన్న పంటలను కోల్పోవల్సిన దుస్థితి ఎదురవుతుంది.

భూసార పరీక్షలపై నిర్లక్ష్యం.. పంటసాగుచేసే సమయంలోనే రైతులు తప్పటడుగులు వేస్తున్నారు. భూసార పరీక్షలు చేయించకుండానే పంటలు వేస్తున్నారు. వ్యవసాయ అధికారుల సూచనలు పట్టించుకోవడంలేదు. ఆపై వివిధ రకాల కాంప్లెక్స్ ఎరువులు విచ్చలవిడిగా వినియోగిస్తున్నారు. దీంతో పెట్టిన పెట్టుబడికూడా చేతికి రావడంలేదు. అలా కాకుండా వ్యవసాయ అధికారుల సూచనల మెరకు భూసార పరీక్షలు చేయిం చి ఆపై ఎరువులు, క్రిమిసంహారక మందులు వినియోగిస్తే మేలు జరుగుతుందని అధికారులు చెబుతున్నారు.

# ప్రజా ప్రభుత్వంలో చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ఈ యాత్ర....

### ప్రజల కోసం పనిచేస్తున్న ప్రజా జనహిత పాదయాత్రలో అందరూ భాగస్వాములు కావాలి

### ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశంలో మంత్రులు లక్ష్మణ్,సీతక్క, ఎమ్మెల్యేలు....

### తెలంగాణ పిసిసి జనహిత పాదయాత్ర పై నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు...











**నమస్తే హైదరాబాద్ :** హన్మకొండ జిల్లా డిసిసి భవన్ నందు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో హన్మకొండ డిసిసి అధ్యక్షుడు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జనహిత పాదయాత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖల మంత్రివర్యులు %ఉ% ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖల మంత్రివర్యులు శ్రీమతి ధనసరి అనసూయ ( సీతక్క), జనహిత పాదయాత్ర ఇంచార్జ్ రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ఠాగూర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, టిపిసిసి ఉపాధ్యక్షుడు %ఉ% జిల్లా పార్లమెంట్ ఇంచార్జి సత్యనారాయణ, ఉమ్మడి వరంగల్ జిల్లా ఎంపీలు బలరాం నాయక్, కడియం కావ్య, ఎమ్మెల్యేలు మామిడాల యశ్విసిని రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, జిల్లా పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ, ఐత ప్రకాష్ రెడ్డి, పైడాకుల అశోక్ లతో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు....

అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ:-...

రాహుల్ గాంధీ ఆలోచన మేరకు నిర్వహిస్తున్న ఈ పాదయాత్ర ద్వారా ప్రజల్లో కి ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి ఫలాలు అందరికీ వివరించే విధంగా ప్రణాళికలు రూపొందించామని అన్నారు.

వర్ధన్నపేట శాసన సభ్యులు ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నేతృత్వంలో పాదయాత్ర జరుగుతుందని మంత్రి అన్నారు.

వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని జనహిత పాదయాత్ర వివరాలు:

తేదీ : 25.08.2025 రోజున సాయంత్రం 04.00 గంటలకు,

వర్ధన్నపేట మండలం, ఇల్లంద మార్కెట్ నుండి వర్ధన్నపేట టౌన్ అంబేద్కర్ సెంటర్ వరకు అనంతరం కార్నర్ మీటింగ్ నిర్వహించడం జరుగుతుంది...

ఆయా జిల్లాల అధ్యక్షులు వారి నేతృత్వంలో పాదయాత్రని విజయవంతం చేసేలా సన్నద్ధం కావాలని మంత్రి పిలుపునిచ్చారు.

గడిచిన 20 నెలల్లో భారతదేశంలోనే ఏ ప్రభుత్వం చేపట్టలేని అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి విజయవంతంగా అమలు జరుగుతున్న నేపథ్యంలో సవివరంగా ఈ యాత్ర ద్వారా ప్రజలకు వివరిస్తామని చెప్పారు.రాహుల్ గాంధీ చేపడుతున్న కార్యక్రమాలు,ఆలోచన విధానాలను వివరించే దిశగా సాగాలని ప్రజలకు మరింత చేరువ అయ్యేందుకు పాదయాత్ర దోహదపడుతుందని వివరించారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని ఇకపై అభివృద్ధి తో పాటు పార్టీ బలోపేతం,కార్యకర్తల అభివృద్ధి,పదవుల విషయంలో మరింత చురుకుగా పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నూరుశాతం విజయం సాధించి తీరుతామని ఆశాభావం వ్యక్తంచేశారు.

వరంగల్ జిల్లా భద్రఖాలి అమ్మవారి ఆశీస్సులతో ఉమ్మడి జిల్లా నేతలు ఐకమత్యంతో సమన్వయంగా పాల్గొనాలని మంత్రి పిలుపునిచ్చారు.

సమావేశానికి ముందు నిన్న సాయంత్రం పరమపదించిన వామపక్ష సీపీఐ నేత సురవరం సుధాకర్ రెడ్డికి నివాళిగా మౌనం వహిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు....

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ:-..

ఈ నెల 25వ తేదీన నా వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జనహిత పాదయాత్రను వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామం నుంచి వర్ధన్నపేట టౌన్ అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించడం జరుగుతుంది. కావున ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు జనహిత పాదయాత్ర కార్యక్రమాన్నీ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు...

నా వర్ధన్నపేట నియోజవర్గం నుంచి 5 వేల మందిని తరలిస్తాను...

మిగతా నియోజవర్గాల నుంచి 1000 చొప్పున తీసుకువస్తే చాలు.. మొత్తం సుమారు 10వేల మంది నాయకులు కార్యకర్తలతో కనీవిని, ఎరగని రీతిలో జనహిత పాదయాత్ర ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల సహకారంతో విజయవంతం చేసే విధంగా కృషి చేస్తానన్నారు...

రేపు మండల స్థాయిలో ముఖ్య నేతలతో సమావేశం ఏర్పాటు చేస్తానన్నారు.

కార్యకర్తలు, నాయకులు లేనిది పార్టీ రానున్న స్థానిక సంస్థలలో మీ అందరిని గెలిపించుకునే బాధ్యత మాది అన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన మెజారిటీ మాదిరి పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు...

పిసిసి రాష్ట్ర నాయకత్వం సూచించిన మార్గదర్శకాలకు అనుగుణంగా గ్రామా గ్రామాన ప్రజల్లోకి చేరుకోవడమే లక్ష్యంగా కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు..

ఈ కార్యక్రమంలో జనహిత పాదయాత్ర %ఉ% శ్రమదానం ఇంచార్జు జూలూరి ధన లక్ష్మి, పులి అనిల్, ఉమ్మడి వరంగల్ జిల్లా రాష్ట్ర, జిల్లా, మండల, డివిజన్, గ్రామ అధ్యక్షులు సీనియర్ నాయకులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు....

# ప్రపంచంలో కనీ వినీ ఎరుగని ఆస్పత్రి.





ఛత్తీస్ ఘడ్ లో రాయపూర్ సత్యసాయి సంజీవనితో మొదలైన ఈ ప్రేమ వాహిని.. దేశం ఎల్లలు ఎప్పుడో దాటిపోయింది. కేవలం భారత దేశంలోని రాష్ట్రాల్లోనే కాకుండా 12 దేశాల్లో వైద్య సేవలు అందిస్తోంది. కర్నాటక రాష్ట్రంలోని ముద్దెనహళ్లి సమీపంలోని సత్యసాయి గ్రామలో ఏర్పాటు చేసిన శ్రీ మధుసూదన్ సాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ ఇప్పటికే రోజుకు వెయ్యి మందికి పైగా ఔట్ పేషంట్లకు సేవలందిస్తోంది. ఈ ఆస్పత్రి ప్రాణం పోసిన బిడ్డలకు, పునర్జన్మనందించిన రోగుల సంఖ్య ఎప్పుడో వేలు దాటి ఏ రోజుకారోజు పెరుగుతూనే ఉంది.

ఉచిత వైద్యమే కాదు%ౕ% వైద్య విద్యను కూడా ఉచితంగా అందిస్తూ దేశంలోనే మొట్ట మొదటి వైద్య కళాశాలగా ఘనత సాధించిన శ్రీ మధుసూధన్ సాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్%ౕ% భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి శత జయంతి నాటికి మరో 600 పడకల ఆస్పత్రిని సత్యసాయి గ్రామంలో సిద్ధం చేస్తోంది. ఆ అద్భుత నిర్మాణం సాగుతున్న ప్రదేశంలో 300 మంది కార్మికులు, ఇంజనీర్లు, ఇతర సిబ్బంది రాత్రి పగలు తేడా లేకుండా నేలపై ఓ అద్భుతాన్ని సృష్టించేందుకు శ్రమిస్తున్నారు.మొత్తం 6లక్షల 50 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ ఆస్పత్రి సిద్ధమవుతోంది. 11 ఆపరేషన్ థియేటర్లు, 400 జనరల్ బెడ్స్, 100 ఐసీయూ బెడ్స్, 100 ప్రైవేట్ బెడ్స్ అంటే మొత్తం 600 పడకలతో నిర్మాణమవుతోంది. ఇది ఆస్పత్రి అసలు స్వరూపం. కార్పొరేట్ ఆస్పత్రులను తలదన్నే రీతిలో, ప్రపంచ స్థాయి సౌకర్యాలతో.. ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా%ౕ% కుల-మత-వర్గ భేదాలు లేకుండా%ౕ% పేద-ధనిక తేడా లేకుండా అందరికీ ఉచితంగా వైద్యం అందించేందుకు సిద్ధమవుతున్న మహోన్నత వైద్యాలయం. సత్యసాయి శత జయంతి వేడుకల నాటికి మన కళ్ల ముందు సాక్షాత్కరించేంది ముమ్మూర్తులా ఇదే భవనం. ఎప్పటిలాగే ఇక్కడ కూడా బిల్లింగ్ కౌంటర్ ఊసే ఉండదు. అన్ని వైద్య సేవలు పూర్తిగా ఉచితం. సరిగ్గా ఈ భవనంలోని నడి మధ్యలో 21 అడుగల నిండైన సత్యసాయి శిల్పం మనకు కన్నుల విందు చేయనుంది.ఇక ఆస్పత్రిలో వైద్య సౌకర్యాల విషయానికొస్తే%ౕ%. ఇక్కడ రోగులు వేచి ఉండే ప్రదేశం నుంచీ ఐసీయూల వరకు ఎక్కడ చూసినా అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో ఉట్టిపడుతూనే ఉంటుంది. అత్యవసర వైద్య సేవలకోసం 33 పడకల ఎమర్జెన్సీ వార్డు, 11 ఆపరేషన్ థియేటర్లు, 400 పడకల జనరల్ వార్డు, 100కి పైగా పడకలతో ఐసీయూ, అవే కాకుండా మరో 100 పడకల ప్రైవేటు వార్డులతో సిద్ధమవుతోంది. ఇక ల్యాబ్ సౌకర్యాల విషయానికొస్తే %జ ు% స్కాన్, %వీ=×% సహా అత్యుత్తమ మెడికల్ ల్యాబ్ సౌకర్యాలు ఈ ఆస్పత్రి సొంతం.కేవలం రోగులకు మాత్రమే కాదు వారి వెంట వచ్చే సహాయకులకు కూడా ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చెయ్యడం శ్రీ మధుసూదన్ సాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ %ఉ% రీసెర్చ్ ప్రత్యేకత. ఇప్పటికే ఉన్న సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి వైద్య సేవల కోసం వచ్చిన వారికి ఆ సంగతి బాగా తెలుసు. ఈ 600 పడకల ఆస్పత్రిలో కూడా అదే స్థాయి సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నారు. అందులో భాగంగా ఒకేసారి 300 మంది కూర్చొని భోజనం చేసేలా డైనింగ్ హాల్‌ను సిద్ధం చేస్తున్నారు.అడగడుగునా అత్యుత్తమ నిర్మాణ శైలితో, ప్రశాంత వాతావరణంలో ఈ ఆస్పత్రి రోగుల బాధల్ని తీర్చే దేవాలయాన్ని తలపిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఉచితంగా వైద్యం అందించడం అంటే ఏదో ఒక రకంగా అందించడం కాదు. అత్యుత్తమం కన్నా ఉత్తమంగా సేవలందించడం అన్నది సత్యసాబాబా వారి మాట. ఆయన మాటల్ని అడుగడుగునా ఆచరణలో చూపిస్తున్నారు శ్రీ మధుసూదన్ సాయి. సత్యసాయిబాబా వారి శత జయంతి వేడుకల నేపథ్యంలో ఈ 600 పడకల ఉచిత వైద్యాలయాన్ని 2025 నవంబర్లో ప్రారంభించబోతున్నారు. గ్రామీణ ప్రాంతంలో ఈ స్థాయి ఆస్పత్రిని నిర్మించడం.. దేశ చరిత్రలోనే కనీ వినీ ఎరుగని సందర్భం..కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా దేశంలోని ప్రముఖ కార్పొరేట్ కంపెనీలు ఈ సేవా మహా యజ్ఞంలో భాగస్వాములవుతున్నాయి. డబ్బులేని కారణంగా ఏ ఒక్కరికీ వైద్యం అందకుండా పోకూడదన్న శ్రీ మధుసూదన్ సాయి లక్ష్యానికి తోడుగా నిలుస్తున్నాయి. అయితే కేవలం కార్పొరేట్ రెస్పాన్సిబిలిటీ మాత్రమే కాదు, ప్రతి వ్యక్తికీ ఇండివిడ్యువల్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కూడా ఉండాలి. కనుక వన్ వరల్డ్- వన్ ఫ్యామిలీ లక్ష్యంగా సాగుతున్న ఈ సేవా యజ్ఞంలో మీరు కూడా భాగస్వాములు కావచ్చు.

# రైతులకు గుడ్ న్యూస్.. పట్టా పాస్ బుక్ లేకున్నా లోన్స్..

## ఆ భయాలు వద్దన్న మంత్రి..



రైతులకు ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ తెలిపింది. ఉచితంగా పట్టాదారు పాస్‌బుక్‌లు పంపిణీ చేయనున్నట్లు మంత్రి అనగాని సత్య ప్రసాద్ వెల్లడించారు. ఈ కొత్త పాస్‌బుక్‌లపై కేవలం ప్రభుత్వ లోగో మాత్రమే ఉంటుందని, ఎటువంటి రాజకీయ పార్టీల చిహ్నాలు ఉండవని ఆయన స్పష్టం చేశారు. తప్పులకు ఆస్కారం లేకుండా, అత్యంత జాగ్రత్తగా పరిశీలించి ఈ పాస్‌బుక్‌లను ముద్రించామన్నారు. ప్రస్తుతం 21 లక్షల పాస్‌బుక్‌లు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. రికార్డులలోని తప్పుల పరిష్కారంగత ప్రభుత్వం చేపట్టిన తొందరపాటు రీ-సర్వే కారణంగా భూ రికార్డులలో అనేక తప్పులు వచ్చాయని మంత్రి సత్య ప్రసాద్ ఆరోపించారు. వాటిని సరిచేయడానికి ప్రస్తుత ప్రభుత్వం పూర్తి దిద్దుబాటు చర్యలు చేపట్టిందని తెలిపారు. రైతుల ఫిర్యాదులను పరిష్కరించడానికి 6,688 గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించామని.. అక్కడ వచ్చిన 2.79 లక్షల దరఖాస్తులను పరిష్కరించామని చెప్పారు. అదేవిధంగా 17,600 గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల ద్వారా 1.85 లక్షల ఫిర్యాదులు పరిష్కరించినట్లు చెప్పారు. రైతులకు భూ రికార్డులలో మార్పులు కోసం నాలుగు నెలల సమయం ఇచ్చామని, వాటిని లైవ్ వెబ్‌ల్యాండ్ డేటాబేస్‌లో అప్‌డేట్ చేశామని మంత్రి వివరించారు.ౖతులు ఆందోళన చెందొద్దుకొత్తగా ముద్రించిన పాస్‌బుక్‌లలోని డేటా నేరుగా లైవ్ వెబ్‌ల్యాండ్ నుండి వస్తుందని.. ప్రింటింగ్ తర్వాత కూడా జాయింట్ కలెక్టర్ స్థాయిలో మరో రౌండ్ క్రాస్-వెరిఫికేషన్ జరుగుతోందని మంత్రి తెలిపారు. దాదాపు 50 శాతం పాస్‌బుక్‌లలో తప్పులు ఉన్నాయనే వార్తలను ఆయన ఖండించారు. “ఇప్పటివరకు తప్పులతో కూడిన ఒక్క పాస్‌బుక్ కూడా జారీ చేయలేదు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు” అని భరోసా ఇచ్చారు. కొత్తగా జారీ చేసిన పాస్‌బుక్‌లలో రైతులు ఏవైనా మార్పులు కోరితే, వాటిని నిబంధనల ప్రకారం ఉచితంగా చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అస్పష్టమైన ఫోటోలు లేదా పేర్లు, జెండర్ వంటి వాటిలో ఉన్న చిన్నపాటి సమస్యలను కూడా పంపిణీకి ముందే సరిచేస్తున్నట్లు చెప్పారు.

పంట రుణాలు, కౌలు రైతుల సమస్యలుపంట రుణాలు తీసుకోవడానికి కొత్త పాస్‌బుక్ తప్పనిసరి కాదని మంత్రి తెలిపారు. బ్యాంకులు లైవ్ వెబ్‌ల్యాండ్‌లోన్ ఛార్జ్ మాడ్యూల్‌ను ఉపయోగించి నిజమైన భూ యజమానిని గుర్తిస్తాయన్నారు. తద్వారా మోసాలు తగ్గుతాయని వివరించారు. పాస్‌బుక్‌లు లేకపోవడం వల్ల రైతులకు రుణాలు విషయంలో ఆలస్యం జరగదని అన్నారు. అలాగే కౌలు రైతుల పేర్లు భూ యజమానులుగా పాస్‌బుక్‌లలో ముద్రిస్తారనే వాదనలను మంత్రి తోసిపుచ్చారు. ఈ సిస్టమ్ అధికారిక 1%దీ (=ా=%) మాస్టర్ రికార్డుల నుండి మాత్రమే పేర్లను ప్రింట్ చేస్తుందని..

# రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమంలో..

## ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు






**నమస్తే హైదరాబాద్ :** పామూరు మండలం లోని వగ్గంపల్లి గ్రామ సచివాలయం లో కనిగిరి శాసనసభ్యులు డా.ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు రైతులకు యూరియా పంపిణీ కనిగిరి ఏఎంసి చైర్మన్ యారవ శ్రీనివాస్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా యారవ శ్రీనివాస్ మాట్లాడుతూ కనిగిరి ఏ ఎంసి పరిధిలో ఎక్కడ కూడా రైతులకు యూరియా కొరత లేదు అని వివరించడం జరిగింది.ఈ కార్యక్రమం లో వగ్గంపల్లి సర్పంచ్ సుబ్బయ్య,గ్రామ టీడీపీ అధ్యక్షులు బైరెడ్డి వెంకటేశ్వర రెడ్డి మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా గణేశ్ ఉత్సవాలు జరుపుకోవాలి....

## నిమజ్జనానికి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు: సీపీ సుధీర్ బాబు ఐపీఎస్....



**నమస్తే హైదరాబాద్ :** గణేష్ ఉత్సవాల బందోబస్తుపై అధికారులతో ఈరోజు రాచకొండ సిపి వీడియో కాన్ఫరెన్స్ త్వరలో ప్రారంభం కానున్న గణేశ్ ఉత్సవాలకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లపై రాచకొండ పోలీస్ కమీషనర్ శ్రీ సుధీర్ బాబు, ఐపీఎస్. శనివారం అధికారులతో సిపి ఆఫీసు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారికి సూచనలు, దిశానిర్దేశం చేశారు.

కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో జరుపుకొనే అతిపెద్ద ఉత్సవాల్లో ఒకటైన వినాయక చవితి వేడుకలు ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడా అవాంఛిత సంఘటనలకు తావులేకుండా ప్రశాంతమైన వాతవరణంలో నిమజ్జనం జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన విషయంలో నిర్వాహకులతో, అధికారులు ముందుగానే సమావేశమై ఏర్పాట్లపై సమీక్షించాలన్నారు. గణేష్ వేడుకల్లో ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వవద్దని, ఈ విషయంలో అందరూ సమిష్టిగా కృషి చేయాలని, ఆయా ప్రాంతాల్లోని పౌరవిభాగాలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.

రానున్న గణేష్ నవరాత్రోత్సవాల ఏర్పాట్ల నిర్వహణ, భద్రతకు సంబంధించిన రాచకొండ పోలీస్ అధికారులు, జీహెచ్ఎంసీ, అగ్నిమాపక శాఖ, నీటి పారుదల శాఖ, వైద్యశాఖ, విద్యుత్, రవాణా తదితర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా సజావుగా జరుపుకునేలా చూడాలన్నారు.నిమజ్జనానికి వచ్చే వారితో మర్యాదగా ఉండాలని, శాంతి భద్రతల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సీపీ సూచించారు. ఇన్ స్పెక్టర్లు అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని విధులు నిర్వర్తించాలన్నారు. డయల్ 100 కాల్స్ కు సత్వరమే స్పందించాలని, సీసీటీవీలను విస్తృతంగా వినియోగించాలని, విజిబుల్ పోలీసింగ్ కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మండపాల్లో డిజే ఏర్పాటుకు అనుమతి లేదని మండపం నిర్వహకులు, కమిటీలకు అధికారులు వివరించి చెప్పాలని సూచించారు. భక్తుల సందర్శనను దృష్టిలో వుంచుకుని మండపాలలో క్యూలైన్లను ఏర్పాటు చేయాలని సూచించారు. మండపాల్లో షార్ట్ సర్క్యూట్ జరగకుండా చోరవ తీసుకొవాలని, కరెంట్ షాక్ కొట్టకుండా మండపాల వద్ద ప్లాస్టిక్ పరదాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో వున్న గణేష్ మండపం నిర్వాహకుల కమిటీ వివరాలు తీసుకోవాలని, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా, సరఫరాలో అంతరాయం లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొవాలని ఆదేశించారు.

రౌడీ షీటర్, సంఘ విద్రోహశక్తులమిద మీద నిఘా ఉంచాలని సూచించారు. వినాయక మండపాల దగ్గర ఎటువంటి సమస్యలు, ఘర్షణలు లేకుండా చర్యలు చేపట్టాలని, సమస్యాత్మక ప్రాంతాలు వుంటే బందోబస్తును పెంచాలని సూచించారు. అవసరమైన ప్రదేశాల్లో ప్రత్యేక పికెట్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలందరూ గణేశ్ ఉత్సవాలను ఘనంగా, శాంతియుతంగా జరుపుకోవాలని, గణేష్ శోభాయాత్రలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా నిర్వహించడానికి పోలీసులతో పటిష్టమైన బందోబస్తు, నిమజ్జనోత్సవానికి అవసరమైన పోలీస్ బందోబస్తు, స్విమ్మర్స్, నిమజ్జనానికి వినియోగించే క్రేన్స్, లైటింగ్స్, సీసీటీవీ కెమెరాల ఏర్పాటుపై సంబంధిత శాఖల సమన్వయంతో నిమజ్జనాన్ని విజయవంతం చేసేందుకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు.అదేవిధంగా రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధిలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పరిస్థితిని పర్యవేక్షించాలని ట్రాఫిక్ అధికారులకు సూచించారు.

నిమజ్జనం సందర్భంగాజిహెచ్ఎంసి అధికారుల సమన్వయంతో ముందుగానే చెరువులు, ఇతర నిమజ్జన నీటి కుంటల వద్ద వీధి దీపాలు, ఫ్లడ్ లైట్లు, అవసరమున్న మేర క్రేన్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. భక్తుల సౌకర్యార్థం గణేశ్ నిమజ్జనం జరిగే చెరువు కట్టల వద్ద టెంట్లు, విద్యుత్ లైట్లను, బారికేడ్లను నిర్మించాలని, మంచి నీటి సౌకర్యం, మొబైల్ టాయిలెట్ల ఏర్పాటు, వైద్య సదుపాయాలను ఏర్పాటు చేయాలన్నారు. 24 గంటలు నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా చేయాలన్నారు. ప్రజలు, భక్తులకు ఇబ్బందులు లేకుండా రోడ్డు మరమ్మతు పనులు, శానిటైజేషన్ పనులను చేపట్టాలన్నారు. గణేష్ వేడుకలను నిర్విఘ్నంగా, ఘనంగా, గౌరవప్రదంగా జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. భద్రతాపరంగా పోలీసులు పూర్తి స్థాయిలో సంసిద్ధంగా ఉన్నారన్నారు.

ఈ సమావేశంలో డీసీపీ ఎస్బి జి నరసింహ రెడ్డి, డిసిపి క్రైమ్స్ అరవింద్ బాబు, డీసీపీ అడ్మిన్ ఇందిరా, అడిషనల్ డీసీపీ అడ్మిన్, ఎస్బి, సీసీఆర్బి ఏసిపిలు తదితరులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

# మన కోదాడ సెలబ్రేషన్ ప్రైవేట్ థియేటర్ గ్రాండ్ ఓపెనింగ్

## తక్కువ ఖర్చుతో బర్త్ డే లకు ఈ థియేటర్ లు ఎంతో మేలు టిపిసిసి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, కారింగుల అంజన్ గౌడ్



**నమస్తే హైదరాబాద్ :** కోదాడ దినదినాభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని మన కోదాడ సెలబ్రేషన్ ప్రైవేట్ థియేటర్ బర్త్ డే లకు చిన్న చిన్న పార్టీలకు అతి తక్కువ ఖర్చు తోటి ప్రజలకు అందుబాటులోకి తేవడం కోదాడ అభివృద్ధికి నిదర్శనమని టిపిసిసి డెలిగేట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి మాజీ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు కారింగుల అంజన్న గౌడ్ లు అన్నారు. శనివారం కోదాడ పట్టణ పరిధిలోని అనంతగిరి రోడ్ లో ఇవి రెడ్డి కాలేజీ ఎదురుగా మన కోదాడ సెలబ్రేషన్ థియేటర్ సిహెచ్ ఉపేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిపిసిసి డెలిగేట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు కారింగుల అంజన్న గౌడ్ లు పాల్గొని థియేటర్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కోదాడ పట్టణం దినదినం అభివృద్ధి పథంలో ముందుకు పోతుందని ఇలాంటి థియేటర్ లు పట్టణాలలో ఏర్పాటు చేయటం వలన ఈ సెలబ్రేషన్స్ చేసుకునే వారికి తక్కువ ఖర్చుతో అన్ని వసతులు అందుతాయని అన్నారు. ఇట్టి అవకాశాన్ని కోదాడ పట్టణ ప్రజలు పరిసర ప్రాంత ప్రజలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కందుల కోటేశ్వరరావు, కొండల్ రెడ్డి, డేగ శ్రీధర్, దావల్, ముస్తఫా, రిటైర్డ్ టీచర్స్ మాతంగి ప్రభాకర్ రావు, పిడమర్తి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు స్త్రీ శక్తి పథకంతో మహిళా సాధికారత విజయోత్సవ సభలో పాల్గొన్న శాసనసభ్యులు శ్రీ కన్నా లక్ష్మీనారాయణ గారు మరియు పల్నాడు జిల్లా అధ్యక్షులు శ్రీ కొమ్మాలపాటి శ్రీధర్ గారు





స్త్రీ శక్తి విజయోత్సవ సభకు భారీగా తరలివచ్చిన మహిళలు
మహిళాభ్యుదయమే కూటమి ప్రభుత్వం ధ్యేయం.
మహిళా సాధికారత కోసం పలు సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్న సత్తెనపల్లి మహిళా లోకం
ఈ కార్యక్రమం లో శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు మాట్లాడుతూ...
ఆడబిడ్డలను అక్కా చెల్లమ్మలను సామాజికంగా ఆర్థికంగా పైకి తీసుకువచ్చి వారి కాళ్లపై వాళ్లు సొంతంగా వ్యాపారాలను చేసుకుని ఎదగాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయం
మహిళా సాధికారత మహిళ స్వావలంబనను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేశారు
మహిళలు ఐదు రకాల బస్సుల్లో ఫ్రీ జర్నీ చేసే వెసులు బాటు.
రోజు పనిచేసే మహిళలకు విద్యార్థినులకు చిన్నపాటి మహిళ ఉద్యోగస్తులకు ఉచిత బస్సు పథకం ద్వారా ప్రయాణ ఖర్చులు భారం తగ్గుతుంది
మహిళలను మహాశక్తిగా తీర్చిదిద్దే లక్ష్యంతో సీఎం చంద్రబాబు గారు అమలు చేస్తున్న పథకాలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. తల్లికి వందనం,దీపం-2, స్త్రీ శక్తి పథకాల ద్వారా మహిళా సాధికారతకు కృషి చేస్తోంది కూటమి ప్రభుత్వం
తల్లికి వందనం బాలికల విద్యకు ఎంతో ప్రోత్సాహకంగా నిలిచిన పథకం తల్లికి వందనం పేదరికంలో ఉన్న కుటుంబాలు బాలికలను ఉన్నతంగా చదివించాలని ఆలోచనలను ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు తల్లికి వందనం పథకం అమలు చేసి ఆడబిడ్డల చదువుకి అండగా నిలిచారు
దీపం పథకం ద్వారా మహిళలు వంటింటి కష్టాలను దూరం చేసింది కూటమి ప్రభుత్వం
దీపం పథకం ద్వారా ప్రతి కుటుంబానికి మూడు ఎల్పిజి సిలిండర్లు ఉచితంగా ఇవ్వటంతో మధ్యతరగతి కుటుంబాలపై పడే ఆర్థిక భారం తగ్గుతుంది
ఆడబిడ్డ నిధి పి ఫోర్ కు అనుసంధానం చేసిన ఆడబిడ్డ నిధి పథకంతో పేద కుటుంబాల్లో ఉన్న మహిళలకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరుతుంది
సొంతగా వ్యాపారాలు స్వయం ఉపాధికి వెసులుబాటు కల్పించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది
ఎన్నికల హామీల్లో భాగంగా చెప్పిన విధంగానే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు రాష్ట్ర ప్రజలకు భరోసాగా నిలిచారు
గతంలో ఎన్నడూ లేని విధంగా అంగన్వాడీలకు ఒకటో తేదీన వేతనాలు అందజేస్తున్నాం
గ్రామైక్య మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీల ద్వారా మూడు లక్షల నుంచి 20 లక్షల వరకు మహిళలకు రుణాలు అందిస్తున్నాం
ఉన్నతి 11 ద్వారా ఎస్సీ ఎస్టీలకు మంజూరు చేసే రుణ పరిమితిని 2 లక్షల నుంచి 5 లక్షలకు పెంచాం
రాష్ట్రవ్యాప్తంగా ఏడాదికి రెండున్నర లక్షల మహిళలని పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలని లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుంది
ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# నల్లగొండ రాయుడుకు ప్రత్యేక పూజలు.!!



**నమస్తే హైదరాబాద్ :**అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండల కేంద్రంలోని నల్లగుట్ట సమీపంలో వెలసిన నెలకోండ రాయుడు శ్రావణమాసం చివరి శనివారం సందర్భంగా స్వామి ప్రత్యేక పూజలు అభిషేకాలు అర్చనలు నిర్వహించి ప్రత్యేకంగా పుష్పాలతో అలంకరణ చేసి భక్తుల దర్శనార్థం కల్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు ఆలయానికి వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బంది కలగకుండా కమిటీ సభ్యులు మరియు గ్రామపెద్దలు ప్రజలు సహకారంతో ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు కార్యక్రమంలో ఈశ్వరప్ప గాజుల శివశంకర కుమ్మర లింగన్న తలారి సూరి పోతిరెడ్డి రామచంద్ర జెడ్ శ్రీనివాసరెడ్డి కుళాయి రాఘవేంద్ర కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# వయోవృద్ధులు చట్టాలు ఉపయోగించుకోవాలి- కె.సురేష్ సీనియర్ సివిల్ జడ్జి



**నమస్తే హైదరాబాద్ :** )సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణ కేంద్రంలో వయోవృద్ధుల దినోత్సవంను పురస్కరించుకుని ది.23-08-25 న స్థానిక పెన్షనర్స్ భవన్ లో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ న్యాయవిజ్ఞాన సదస్సులో సీనియర్ సివిల్ జడ్జి కె సురేష్ మాట్లాడుతూ వయోవృద్ధులు(సీనియర్ సిటిజన్స్) తమకు ఉన్న హక్కులు,చట్టాలు తెలుసుకొని ఉపయోగించుకోవాలని కోరారు. సమాజంలో మానవతా విలువలు తగ్గి,ఆర్థిక సంబంధాలు ప్రధానంగా మారినాయన్నారు.ఆస్తుల పంపకాలు, ఇతర ఆర్థిక పరమైన విషయాల్లో సమస్యలు వస్తున్నాయని, వయోవృద్ధులుగా ఉన్న వారిని నిర్లక్ష్యం చేస్తున్నారని అప్పుడు ట్రిబ్యునల్, కోర్టు లను ఆశ్రయించి న్యాయం పొందాలన్నారు. వయోవృద్ధుల సమస్యలు పరిష్కారం కోసం చట్టాలను ఉపయోగించుకోవాలన్నారు ఆర్డిఓ ఆధ్వర్యంలో ట్రిబ్యునల్ ద్వారా వయోవృద్ధుల సంక్షేమం కోసం,హక్కుల కోసం పని చేస్తుందన్నారు. 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎండీ. ఉమర్ మాట్లాడుతూ వయోవృద్ధుల కోసం ప్రభుత్వాలు అనేక రాయితీలు కల్పిస్తున్నామన్నారు.ఆదాయ పన్ను,బ్యాంక్ లలో రాయితీలు, ఆర్టీసీ, రైల్వే,ఇతర ప్రయాణ సౌకర్యం కల్పించడం జరుగుతుంది. అలాగే కోర్టుల్లో కూడా జీవనభృతి కోసం కేసులు వేసుకోవచ్చని,అలాగే ప్రాపర్టీ గిఫ్ట్ చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య అధ్యక్షతన జరిగిన ఈ న్యాయ విజ్ఞాన సదస్సులో 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎండి.ఉమర్, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ సిహెచ్ . సత్యనారాయణ, బార్ అసోసియేషన్ కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, పెన్షనర్స్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య,నాయకులు,బొల్లు రాంబాబు, వేనేపల్లి శ్రీనివాసరావు,గడ్డం నర్సయ్య, న్యాయవాదులు గట్ల నర్సింహారావు, యడ్లపల్లి వెంకటేశ్వరరావు,మంద వెంకటేశ్వర్లు,హేమలత,జి. ఎస్బాబ్ట్, లీగల్ సర్వీస్ కమిటీ సిబ్బంది, సీనియర్ సిటిజన్స్ తదితరులు పాల్గొన్నారు.ఉయ్యాల నర్సయ్య,ఉపాధ్యక్షులు, బార్ అసోసియేషన్, కోదాడ.

# పుస్తక ప్రదర్శనలో పాలపిట్ట ఆవిష్కరణ

**నమస్తే హైదరాబాద్ :**మూడవ రాష్ట్రస్థాయి ఒంగోలు పుస్తక ప్రదర్శన సందర్భంగా ఆర్ట్స్ అండ్ లెటర్స్ మంచి సాహిత్యానికి నెలవు ఏర్పాటు చేసిన బుక్ స్టాల్ నందు పాలపిట్ట దీర్ఘ కావ్యాన్ని దమ్మాచార్య గాండ్ల హరిప్రసాద్, ప్రిన్సిపల్ దమ్మాల నాగేశ్వరరావు, ప్రొఫెసర్ అంజిబాబు, పుస్తక మహోత్సవ ఆర్ట్స్ అండ్ లెటర్స్ బుక్ స్టాల్ నిర్వాహకులు మేడికొండ ఆనంద్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగినది. ప్రకాశం జిల్లా ఒంగోలు నందు జరుగుతున్న పుస్తక ప్రదర్శనలలో పాలపిట్ట దీర్ఘ కావ్యం ఆవిష్కరించడం,పాలపిట్ట దీర్ఘ కావ్య రచయిత ముప్పవరపు.కిషోర్ మంచి సాహిత్యం అందించడం అభినందనీయమని ఆవిష్కర్తలు అభిప్రాయపడ్డారు. ఈనెల 24 వరకు జరగనున్న బుక్ స్టాల్ ను సాహితీపరులందరూ సందర్శించాల్సినదిగా నిర్వాహకులు కోరారు. కవి ఉమ్మడిశెట్టి నాగేశ్వరరావు రచించిన మంచు పొగ కవితా సంకలనం తోపాటు ఉపాసక గాండ్ల.హరిప్రసాద్ సంకలనం చేసిన ఏది సనాతన ధర్మం పుస్తకాలను పరిచయం చేశారు.

# సినిమా



## ఆ బ్లాక్ బస్టర్ హిట్ మిస్ చేసుకున్న వైష్ణవి చైతన్య..

వైష్ణవి చైతన్య.. తెలుగు సినీప్రియులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు. నటనపై ఆసక్తితో సినీరంగంలోకి అడుగుపెట్టింది. మొదట్లో చిన్న చిన్న షార్ట్ ఫిల్మ్స్ ద్వారా యూట్యూబ్ లో గుర్తింపు తెచ్చుకుంది. ముఖ్యంగా షణ్ముక్ జస్వంత్ తో కలిసి ఆమె చేసిన సాఫ్ట్ వేర్ డెవలపర్ సిరీస్ ఏ స్థాయిలో విజయం సాధించిందో చెప్పక్కర్లేదు.ఆ తర్వాత నెమ్మదిగా సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు పోషించింది. షార్ట్ ఫిల్మ్స్, సినిమాలు, ఇన్ స్టా రీల్స్ ద్వారా భారీ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. బేబీ సినిమాతో కథానాయికగా తెరంగేట్రం చేసింది. ఆనంద్ దేవరకొండ నటించిన ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్టయ్యింది. ఈ సినిమాతో వైష్ణవి చైతన్య ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది. బేబీ సినిమాతో టాలీవుడ్ లో క్రేజీ హీరోయిన్ స్టార్ స్టేటస్ సంపాదించుకున్న వైష్ణవికి.. ఆ తర్వాత తెలుగులో వరుస అవకాశాలు క్యూ కట్టాయి.బేబీ తర్వాత లవ్ మీ, జాక్ వంటి చిత్రాలతో ఆకట్టుకుంది. ప్రస్తుతం చేతిలో మరిన్ని చిత్రాలతో బిజీగా ఉంది. పదిహేనేళ్ల వయసులోనే నటిగా అవకాశాల కోసం ప్రయత్నాలు స్టార్ట్ చేసింది వైష్ణవి. గతంలో బేబీ మూవీ ప్రమోషన్లలో తన జర్నీ గురించి అనేక విషయాలు పంచుకుంది. ఓ ఈవెంట్ లో ఉదయం నుంచి సాయంత్రం వరకు డ్యాన్స్ చేస్తే ఏడు వందలు ఇచ్చారని తెలిపింది. ఇక బేబీ సినిమాకు ముందు ఆమె రెండు సినిమాలకు అగ్రిమెంట్ చేసుకుందట.అందులో ఒకటి బలగం సినిమా. ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలై భారీ విజయాన్ని అందుకున్న ఈ సినిమా ఎన్నో జాతీయ, అంతర్జాతీయ అవార్డ్స్ గెలుచుకుంది. అయితే ఈ సినిమాకు ముందుగా వైష్ణవిని ఎంపిక చేసుకున్నారట. కానీ అప్పటికే ఆమె బేబీ సినిమాతో బిజీగా ఉండడంతో బలగం నుంచి తప్పుకుందట. దీంతో బేబీ కోసం బలగం బ్లాక్ బస్టర్ హిట్ మిస్ చేసుకుంది. కానీ ఆ తర్వాత వచ్చిన బేబీ మూవీ సైతం భారీ విజయాన్ని అందుకుంది. ఈ సినిమాతో తెలుగులో ఆమె క్రేజ్ మారిపోయింది.





## బుల్లెట్ ప్రూఫ్ కాఫీ అంటే ఏమిటి?

బుల్లెట్ ప్రూఫ్ కాఫీ ఇటీవల బాగా ప్రాచుర్యం పొందింది. ఆరోగ్యం, ఫిట్నెస్ పై శ్రద్ధ ఉన్నవారు .. ముఖ్యంగా కీటో డైట్ పాటించే వ్యక్తులు దీనిని తమ ఆహారంలో చేర్చుకుంటున్నారు. ఈ కాఫీ శరీరానికి తక్షణ శక్తిని ఇవ్వడమే కాదు మానసిక దృష్టిని కూడా పెంచుతుంది. అయితే బుల్లెట్ ప్రూఫ్ కాఫీతో రోజును ప్రారంభించడం నిజంగా ప్రయోజనకరంగా ఉందా? ప్రయోజనాలు ఏమిటి ? ఉదయం ఖాళీ కడుపుతో తీసుకోవడం సరైనదేనా అని తెలుసుకుందాం.

బుల్లెట్ ప్రూఫ్ కాఫీ అంటే ఏమిటి?

బుల్లెట్ప్రూఫ్ కాఫీ అనేది బ్లాక్ కాఫీ , గడ్డితో తయారుచేసిన ఉప్పు లేని వెన్న , %వీజు% (కొబ్బరి నూనె నుండి తీసిన మీడియం-చైన్ ట్రైగ్లిజరైడ్స్ నూనె) నూనె మిశ్రమాన్ని కలిగి ఉన్న ఒక ప్రత్యేక రకమైన కాఫీ. దీనిని నురుగుగా, క్రీముగా చేయడానికి కలుపుతారు. ఇది సాధారణ కాఫీ కంటే రుచికరంగా, పోషకంగా ఉంటుంది. ఇది అడపాదడపా డైట్ చేసేవారి కోసం లేదా కీటో డైట్ను అనుసరిస్తున్న వారి కోసం ప్రత్యేకంగా రూపొందించబడింది.

బుల్లెట్ ప్రూఫ్ కాఫీ ప్రయోజనాలు

తక్షణ శక్తి వనరు %- వీజు% నూనె త్వరగా జీర్ణమవుతుంది. శరీరానికి తక్షణ శక్తిని అందిస్తుంది. రోజంతా మిమ్మల్ని చురుకుగా ఉంచుతుంది.

మెదడు పనితీరు మెరుగుపడుతుంది %- వీజు% ఆయిల్, ఆరోగ్యకరమైన కొవ్వులు మెదడుకు తక్షణ శక్తిని అందిస్తాయి. దృష్టి , ఏకాగ్రతను మెరుగుపరుస్తాయి.

బరువు తగ్గడానికి సహాయపడుతుంది %-% ఇది కొవ్వును కాల్చడాన్ని వేగవంతం చేస్తుంది. ఎక్కువసేపు మిమ్మల్ని కడుపు నిండి ఉండేలా చేస్తుంది. తద్వారా తీసుకునే కేలరీలను తగ్గిస్తుంది.

ఇన్సులిన్ స్పైక్ నివారణ- ఇందులో కార్బోహైడ్రేట్లు ఉండవు కనుక ఇది రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచుతుంది. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు ప్రయోజనకరంగా ఉంటుంది.

అడపాదడపా డైట్ చేసేవారికి సహాయపడుతుంది- దీన్ని తీసుకోవడం వల్ల ఆకలి ఆలస్యం అవుతుంది. ఉపవాస సమయాన్ని పెంచడంలో సహాయపడుతుంది.

రోజును బుల్లెట్ ప్రూఫ్ కాఫీతో ప్రారంభిస్తున్నారా..!

కీటో డైట్లో ఉంటే లేదా అప్పుడప్పుడు డైట్ చేస్తుంటే బుల్లెట్ప్రూఫ్ కాఫీ రోజుని దీనితో ప్రారంభించవచ్చు. ఇది ఆకలిని నియంత్రిస్తుంది. కొవ్వును కాల్చడాన్ని వేగవంతం చేస్తుంది. అయితే ఎవరికైనా అధిక కార్బ్ డైట్లో ఉంటే లేదా కొవ్వులను జీర్ణం చేసుకోవడంలో ఇబ్బంది ఉంటే.. ప్రతిరోజూ దీనిని తీసుకోవడం హానికరం కావచ్చు.

ఎవరు జాగ్రత్తలు తీసుకోవాలి?

అధిక కొలెస్ట్రాల్ %-% అధిక కొలెస్ట్రాల్ స్థాయిలు ఉన్నవారు దీనిని తీసుకోకూడదు.

జీర్ణ సంబంధిత సమస్యల విషయంలో %-% అధిక మొత్తంలో కొవ్వు కొంతమందికి గ్యాస్, ఆమ్లత్వం లేదా కడుపు సమస్యలను కలిగిస్తుంది.

తయారీ విధానం:

సాధారణ పాలు లేకుండా బ్లాక్ బ్రూ కాఫీని చేయండి.

ఈ కాఫీని మిక్సీలో వేసి వెన్న లేదా దేశీ నెయ్యి , %వీజు% నూనెని కలిపి నురుగు వచ్చే వరకు గ్రైండ్ చేయండి.

నచ్చిన వారు తేనెను లేదా తాటి బెల్లం వేసుకుని తాగండి.



## ప్రయోజనాలు ఉన్నాయని.. వీటిని ఎక్కువగా తింటున్నారా?

వేరుశెనగ మనందరికీ ఇష్టమైన ఆహారం. వీటిని తీసుకోవడం వల్ల వాటిలో ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్ వంటి అనేక ముఖ్యమైన పోషకాలు మన శరీరానికి అందుతాయి. మాంసాహారం ఎక్కువగా తినని వ్యక్తులు ప్రోటీన్ అవసరాల కోసం వేరుశెనగను ఎక్కువగా తీసుకుంటూ ఉంటారు. బాదం, వాల్నట్, జీడిపప్పు వంటి ఇతర నట్స్తో పోలిస్తే దీని ధర చాలా తక్కువ. అదే సమయంలో, మిగతా నట్స్లో దొరికే అన్ని పోశకాలు ఈ వేరుశెనగలో కూడా ఉంటాయి. తక్కువ ధరకు అధిక శక్తిని అందించే ఈ వేరుశెనగలు ఆరోగ్యానికి మంచివే అయినప్పటికీ, వాటిని అధిక మొతాదులో తీసుకోవడం ప్రమాదకరమని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. వీటిని అధికంగా తీసుకోవడం వల్ల ఎలాంటి సమస్యలు వస్తాయో ఇక్కడ తెలుసుకుందాం.వేరుశెనగలు ఎక్కువగా తినడం వల్ల కలిగే సమస్యలు

వేరుశనగలో కేలరీలు, కొవ్వు అధికంగా ఉంటాయి. ఇవి గుండెకు మంచివే అయినప్పటికీ, వీటిని ఎక్కువ పరిమాణంలో తినడం వల్ల శరీరంలో అదనపు కేలరీలు చేరి, వేగంగా బరువు పెరుగుతారు. కాబట్టి, డైట్ చేసేవారు ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు.

తడి, సరిగ్గా నిల్వ చేయని వేరుశనగలపై అఫ్లాటాక్సిన్ అనే హానికరమైన ఫంగస్ పెరుగుతుంది. వాటని తినడం వల్ల కాలేయానికి తీవ్రమైన నష్టాన్ని కలిగించడమే కాకుండా కాలేయ క్యాన్సర్కు కూడా దారితీస్తుంది. అందుకే మీరు పాత వాటిని కాకుండా తాజా, ఎండిన వేరుశెనగలను మాత్రమే తినాలి.

ఇది కూడా చదవండి: రాగి పాత్రలో నీరు తాగేటప్పుడు.. ఈ నాలుగు తప్పులు అస్సులు చేయకండి!

## 3 దేశాలు, 54 మ్యాచ్‌లు.. 2027 వన్డే ప్రపంచ కప్ వేదికలు ఖరారు.




2027లో జరగనున్న ఐసీసీ పురుషుల క్రికెట్ ప్రపంచ కప్ కోసం సన్నాహాలు మొదలయ్యాయి. ఈ టోర్నమెంట్ను దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా సంయుక్తంగా నిర్వహించనున్నాయి. మొత్తం 54 మ్యాచ్లు జరిగే ఈ మెగా ఈవెంట్ కోసం ఎంపిక చేసిన స్టేడియాలను క్రికెట్ దక్షిణాఫ్రికా (%జూూ%) ప్రకటించింది. దక్షిణాఫ్రికా, జింబాబ్వే సంయుక్తంగా ప్రపంచ కప్ను నిర్వహించడం ఇది రెండోసారి కాగా, నమీబియా ఈ పెద్ద టోర్నమెంట్ను మొదటిసారి నిర్వహిస్తుంది.

ఈ స్టేడియాలలో మ్యాచ్లు..

ఈ ప్రపంచ కప్లో దక్షిణాఫ్రికా 44 మ్యాచ్లకు ఆతిథ్యం ఇవ్వగా, మిగిలిన 10 మ్యాచ్లు జింబాబ్వే, నమీబియాలో జరుగుతాయి. దక్షిణాఫ్రికాలో ఎనిమిది స్టేడియంలు ఎంపిక చేశాయి. వాటిలో జోహన్నెస్బర్గ్లోని వాండరర్స్ స్టేడియం, కేప్ టౌన్లోని న్యూలాండ్స్ క్రికెట్ గ్రౌండ్, దర్బన్లోని కింగ్స్మీడ్ క్రికెట్ గ్రౌండ్, ప్రిటోరియాలోని సెంచూరియన్ పార్క్, బ్లూమ్ఫోంటెయిన్లోని మాంగాంగ్ ఓవల్, గ్కెబెర్హాలోని సెయింట్ జార్జ్ పార్క్, తూర్పు లండన్లోని బఫెలో పార్క్, పార్ల్లోని బోలాండ్ పార్క్ ఉన్నాయి. ఈ మైదానాలన్నీ వాటి అద్భుతమైన సౌకర్యాలు, చారిత్రక ప్రాముఖ్యతకు ప్రసిద్ధి చెందాయి.

దక్షిణాఫ్రికా మాజీ ఆర్థిక మంత్రి ట్రెవర్ మాన్యుయేల్ స్థానిక నిర్వాహక కమిటీకి అధిపతిగా ఉంటారు. దక్షిణాఫ్రికాలో మ్యాచ్లు జోహన్నెస్బర్గ్, ప్రిటోరియా, కేప్ టౌన్, దర్బన్, గ్కెబెర్హా, బ్లూమ్ఫోంటెయిన్, తూర్పు లండన్, పార్ల్లలో జరుగుతాయని %జూూ% ఒక ప్రకటనలో తెలిపింది. అదే సమయంలో, %జూూ% అధ్యక్షురాలు పెర్ల్ మాఫోషే మాట్లాడుతూ, 'వైవిధ్యభరితమైన, సమ్మిళితమైన, ఐక్యమైన దక్షిణాఫ్రికాను ప్రతిబింబించే ప్రపంచవ్యాప్త, స్ఫూర్తిదాయకమైన ఈవెంట్ను నిర్వహించడం %జూూ% లక్ష్యం' అని అన్నారు.

ఈ టోర్నమెంట్ ఏ ఫార్మాట్లో జరుగుతుందంటే..

2027 ప్రపంచ కప్లో 14 జట్లు పాల్గొంటాయి. దాని ఫార్మాట్ 2003 ప్రపంచ కప్ లాగా ఉంటుంది. రెండు గ్రూపులుగా ఉంటుంది. ప్రతి గ్రూపులో ఏడు జట్లు ఉంటాయి. చివరిసారిగా 2003లో దక్షిణాఫ్రికా ఈ టోర్నమెంట్ను జింబాబ్వే, కెన్యాతో కలిసి నిర్వహించింది. అప్పుడు ఆస్ట్రేలియా జట్టు టైటిల్ను గెలుచుకుంది.




Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..